# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 06, జూలై 2025 | 16 పేజీలు




## శానిటేషన్ విధానాలు ఆదర్శంగా నిలవాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్



2వ పేజీలో...

# ఆమోదం తెలిపేలా అడుగులు




42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ

- ఆమోదం తెలిపేలా అడుగులు
- కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బిసి సంక్షేమ సంఘం వినతి
- పార్టీ, ప్రభుత్వ పదవుల భర్తీపై కాంగ్రెస్ ఫోకస్
- స్థానిక సమరానికి సన్నద్ధమవుతున్న కాంగ్రెస్
- సంక్షేమ పథకాల విస్తృత ప్రచారానికై నిర్ణయం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : సుదీర్ఘ పోరాట ఫలితంగా బీసీలు 42శాతం రిజర్వేషన్లు సాధించారు. వివిధ పార్టీలలోనే బీసీలు అంత ఐక్యత రాగానే ఆలపించి అనుకున్నది సాధించారు. బీసీల ఒత్తిడి మేరకు ఆందోళనల కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు కృషి చేస్తుంది. రాష్ట్ర శాసనసభలో కూడా 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేసింది. ఆ తర్వాత కేంద్రం ఆమోదించేలా ఒత్తిడి చేయాలని బీసీ సంఘాలు సూచించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా అడుగులు వేస్తుంది.

2వ పేజీలో...



మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటన మా పార్టీకి సంబంధం లేదు.. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి.. జగన్

## మావోయిస్టు నేత దామోదర్..

# దళంలోనే ఉన్నాడు..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త ;

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లను ప్రత్యేక్షంగా, పరోక్షంగా దెబ్బతీయ డానికి పోలీసులు, సోషల్ మీడియాలలో కావలని చేసిన దుష్పచారం పూర్తిగా అవాస్తవమని, మావోయిస్టు కమిటీ రాష్ట్ర నేత బడే దామోదర్ అలియాస్ చొక్కారావు మావోయిస్టు పార్టీలోనే తన విధులు నిర్వర్తిస్తున్నాడని, ఆయన ఎక్కడ లొంగి పోలేదని, ఎన్‌కౌంటర్‌లో మృతి చెందలే దని, ప్రజలు గమనించాలని పోలీసుల దుష్పచారాలను ఖండించాలని, మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు తమ పార్టీకి ఎలాంటి సంబంధంలేదని మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శనివారం విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

2 లో..

# ఆర్ఎం సార్... మా దసరా కానుకేది..!?

## లక్కీడ్రా విజేత ఆవేదన



16వ పేజీలో...

# ట్రిపుల్ ఐటీకి అర్హత సాధించిన విద్యార్థులు

## అభినందించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



16వ పేజీలో...

# ఆమోదం తెలిపేలా అడుగులు

**42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ**

**కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బిసి సంక్షేమ సంఘం వినతి**

**పార్టీ, ప్రభుత్వ పదవుల భర్తీపై కాంగ్రెస్ ఫోకస్**

**స్థానిక సమరానికి సన్నద్ధమవుతున్న కాంగ్రెస్**

**సంక్షేమ పథకాల విస్తృత ప్రచారానికై నిర్ణయం**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : సుదీర్ఘ పోరాట ఫలితంగా బీసీలు 42శాతం రిజర్వేషన్లు సాధించారు. వివిధ పార్టీలలోనే బీసీలు అంత ఐక్యత రాగానే ఆలపించి అనుకున్నది సాధించారు. బీసీల ఒత్తిడి మేరకు ఆందోళనల కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు కృషి చేస్తుంది. రాష్ట్ర శాసనసభలో కూడా 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేసింది. ఆ తర్వాత కేంద్రం ఆమోదించేలా ఒత్తిడి చేయాలని బీసీ సంఘాలు సూచించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించేలా అడుగులు వేస్తుంది. ఈనెల 4న హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తల సమ్మేళన కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని సభాముఖంగా హామీ ఇచ్చారు. దీంతో బీసీలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం రిజర్వేషన్ బిల్లు ఆమోదించే విధంగా రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధిష్ఠానము సూచనల మేరకు బీసీల 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో అమలు చేసి తీరుతారని నమ్మకం బీసీల్లో ఏర్పడింది. ఇక కేంద్రంపై ఒత్తిడి తెచ్చే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. కేంద్రం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా ఒత్తిడి తేవాలని బీసీ సంక్షేమ సంఘాల నాయకులు హైదరాబాదులో శుక్రవారం మల్లికార్జున కర్గేకు వినతిపత్రం అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు ఖర్గేను కలసి విన్నవించారు. రాష్ట్రంలో బీసీల జనాభా ప్రకారం పదవులు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి తో పాటు ఐదుగురికి మంత్రి పదవుల అవకాశం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా కార్పొరేషన్ పదవుల్లో బీసీలకు తగిన అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో 50శాతం శాతానికి పైబిలుకు బీసీ జనాభా ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆచితూచి వ్యవహరిస్తుంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టం జరుగుతుందని కాంగ్రెస్ జాతీయ అధిష్ఠానంతో పాటు రాష్ట్ర అధిష్ఠానం కూడా ఆలోచనలో పడింది. వరస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము జాగ్రత్తగా అడుగులు వేస్తుంది. గ్రామపంచాయతీ సర్పంచుల, ఎంపీటీసీలు, జడ్పిటిసీలు, మున్సిపాలిటీలు ఎన్నికలు వరుసగా జరగనున్నందున బీసీల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని నిర్ణయానికి కాంగ్రెస్ వచ్చింది. ఈ క్రమంలోనే హైదరాబాదులో జరిగిన సమ్మేళనంలో 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని బీసీలకు హామీ ఇచ్చింది. దీంతో బీసీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో కాంగ్రెస్ ఎన్నికల సమరానికి సన్నద్ధమవుతుంది. హైదరాబాదులో జరిగిన సమ్మేళనంలో పార్టీ కేడర్ ఎన్నికలకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు ఇవ్వడంతో పార్టీ శ్రేణులంతా గ్రామాల్లో ఎన్నికల సమరానికి సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీ, ప్రభుత్వ పదవులను ఈనెల 30 లోపు భర్తీ చేయాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశించారు. కొంతకాలంగా పదవుల కోసం ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురుచూస్తున్నారు. పార్టీ లో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చురుకైన పాత్ర పోషిస్తున్న పార్టీ నాయకులంతా పదవుల కోసం వేచి ఉన్నారు. పార్టీ పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కూడా ఇవ్వాల్సి ఉంది. ఈనెల 30 లోపు పదవులను భర్తీ చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పదవులు ఇస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరింత ఉత్సాహంగా పనిచేసే పార్టీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపిస్తారని ఉద్దేశంతో పదవుల భర్తీకి శ్రీకారం చుట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు మంచిగా ఉందని సమర్థవంతమైన పాలన ప్రజలకు అందిస్తున్నారని ఏఐసీసీ అగ్రనేత ఖర్గే సభాముఖంగా అనడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. ఇదే ఉత్సాహంతో స్థానిక ఎన్నికల సమరం దూకుడు పెంచనున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం గొప్ప విషయమని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. కితాబు ఇచ్చారు. ఎలాంటి వర్గాలకు తావివ్వకుండా ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఆదేశించారు. వర్గ విభేదాలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంతా ఒక తాటిపై ఉండి పార్టీ ఆధిపత్యాన్ని నిలపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సూచించిన నేపథ్యంలో కాంగ్రెస్లో ఐక్యత రాగం ఏర్పడనుంది. భారత రాష్ట్ర సమితి, బిజెపికి వ్యతిరేకంగా ఎన్నికల్లో యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని పేర్కొంటూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరేందుకు స్థానిక ఎన్నికల్లో బీసీల ఓట్లు పొందేందుకు కాంగ్రెస్ చర్యలు తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొంటూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించడంతో పార్టీ శ్రేణులంతా ఇక ప్రచారంలో మునిగి తేలనున్నారు. 18 నెలల్లో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నందున వాటన్నిటిని స్థానిక సంస్థల ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ధీమాతో కాంగ్రెస్ ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వంతో ఆమోదించ చేస్తే స్థానిక సమరంలో కాంగ్రెస్కు లబ్ధి జరగనుంది. అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపే పనిలో కాంగ్రెస్ సిద్ధమవుతుంది. నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి గావించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ బిల్లు కూడా వెంటనే కేంద్ర ప్రభుత్వంతో ఆమోదించే విధంగా కాంగ్రెస్ అడుగులు వేస్తుంది.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి..

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్..**

ప్రభాతవార్త కొనరావుపేట : జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశా లకు 5 కోట్ల 14 లక్షల రూపాయలతో చేపట్టిన అదనపు మౌలిక వసతుల నిర్మాణం పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. కేంద్ర మంత్రి వర్యులకు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఘనంగా స్వాగతం పలికారు. అనంత రం విద్యార్థులచే ఏర్పాటు చేసిన వైజ్ఞ విజ్ఞాన పరికరాలు ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనకు తిలకించి వాటి వివరాలను ఆరా తీశారు. అనంతరం ఏఐ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించి తరగతి లో విద్యార్థులతో విద్యా భ్యాసన గురించి వివరాలు అడిగితెలుసుకున్నారు. ఏకలవ్య పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడు తూ.. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 5 కోట్ల 14 లక్షల రూపాయలతో స్టాఫ్ క్వాటర్స్, కాంపౌండ్ వాల్, అంతర్గత సీసీ రోడ్లు, లైటింగ్, బాలురు బాలికల వార్డెన్ గృహం నిర్మించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. ప్రభుత్వం ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్లో అందిస్తున్న సౌకర్యాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా క్లిష్టమైన సమస్యల పరిష్కారం లభిస్తుందని, నూతన టెక్నాలజీ పిల్లలు అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి మంచి దేశ పౌరులు తయారు కావాలని అన్నారు. భారత దేశము ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో శంకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఆర్.ఎస్. యాదవ్, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెట్ స్కి స్కూటర్ తరలింపును అడ్డుకున్న బిఆర్ఎస్


కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ లోయర్ మానేరు నదిలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి రాష్ట్ర మంత్రి ప్రస్తుత శాసనసభ్యుడు గంగుల కమలాకర్ నేతృత్వంలో.. నగరపాలక సంస్థకు కేటాయించిన సీఎం అస్యూరెన్స్ నిధుల ద్వారా కొనుగోలు చేసిన జెట్ స్కి స్కూటర్ ను శనివారం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని.. బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు.లేక్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కరీంనగర్ నగర ప్రజల డబ్బులతో కొనుగోలు చేసిన స్కూటర్ ను వెంటనే తిరిగి తీసుకురావాలంటూ నినాదాలు చేశారు.. ధర్నా విషయం తెలుసుకున్న పర్యాటకశాఖ అధికారులు తిరిగి జెట్ స్కి స్కూటర్ ను మానేరు నదిలో యధాస్థానానికి చేర్చారు. ఈ సందర్భంగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ కరీంనగర్ పట్టణాన్ని అభివృద్ధి లో హైదరాబాద్ తర్వాత రెండో స్థానంగా ఉంచేందుకు వందల కోట్ల రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అందులోనే భాగంగా 24 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం గల లోయర్ మానేరు నదియందు పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు మానేరు నదిలో రెండు జెట్స్ కి స్కూటర్లను, స్ప్రీడ్‌బోట్ బోట్ ను కొనుగోలు చేసి,కాలేశ్వరం జలాలతో మానేరు నదిలో ఎప్పుడూ 20 టీఎంసీలు తగ్గకుండా నీరు నిల్వ ఉంచమన్నారు .పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేందుకు బోట్లను నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకప్పుడు మానేరు నది వద్ద పర్యాటకులతో కలకలలాడేదని.. ఇటు మానేరు నది తో పాటు దక్షిణ భారతదేశంలోనే కరీంనగర్ నగరం ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో మానేరు రివర్ ఫ్రంట్ లాంటి ఒక గొప్ప ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఒప్పించి,కరీంనగర్ కు తీసుకువచ్చి అభివృద్ధి చేశామన్నారు.కరీంనగర్ ప్రజల డబ్బులు ద్వారా కొనుగోలు చేసిన జెట్ కి స్కూటర్లు తిరిగి తెప్పించడమే అందుకు నిదర్శనం అన్నారు. కరీంనగర్ ప్రజల ఆస్తి కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్,ఏవి రమణ, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, బిఆర్ఎస్ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు నేత దామోదర్.. దళంలోనే ఉన్నాడు..

**మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటన మా పార్టీకి సంబంధం లేదు.. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి.. జగన్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లను ప్రత్యక్షంగా, పరోక్షంగా దెబ్బతీయడానికి పోలీసులు, సోషల్ మీడియాలలో కావలని చేసిన దుష్ప్రచారం పూర్తిగా అవాస్తవమని, మావోయిస్టు కమిటీ రాష్ట్ర నేత బడే దామోదర్ అలియాస్ చొక్కారావు మావోయిస్టు పార్టీలోనే తన విధులు నిర్వర్తిస్తున్నాడని, ఆయన ఎక్కడ లొంగిపోలేదని, ఎన్‌కౌంటర్లో మృతి చెందలేదని, ప్రజలు గమనించాలని పోలీసుల దుష్ప్రచారాలను ఖండించాలని, రాష్ట్ర మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు తమ పార్టీకి ఎలాంటి సంబంధంలేదని మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ శనివారం విలేకరులకు



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

7/5/2025

జగన్

అధికార ప్రతినిధి

విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సైతం మావోయిస్టు నేత దామోదర్ ఎన్‌కౌంటర్లో చనిపోయినట్లు, అనారోగ్యంతో లొంగిపోతున్నట్లు ఇప్పటికి అనేకసార్లు ప్రచారం చేసారని, విప్లవ భావాలు కల్గిన ప్రజలను, ప్రజాస్వామ్యవాదులను గందరగోళం పర్చడానికి మానసిక యుద్ధంలో భాగంగానే పోలీసులు ఈ దుష్ప్రచారం చేస్తున్నారని, మావోయిస్టు నేత జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల 26.06.2025న మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో మంత్రి సీతక్కపై వచ్చిన పత్రిక ప్రకటనకు మా పార్టీకి ఎలాంటి సంబంధంలేదని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో స్పష్టం చేసారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం మావోయిస్టు పార్టీపై కొనసాగిస్తున్న పాశవిక ఆపరేషన్ కగార్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకిస్తున్నదని, ఎన్‌కౌంటర్లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ సామాజిక సమస్యలపై, రాజకీయ సమస్యలపై అనిచివేతలపై ప్రజల పక్షాన ఉద్యమిస్తుందని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైంది కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికి తెలిసిందే. ఇది ఇలా ఉండగా తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికి పోలీసులు మాత్రం ఉద్దేశపూర్వకంగా మావోయిస్టుపార్టీకి ప్రజలు ఎలాంటి సహకారాన్ని అందించకూడదని, సహకరించినవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, వారిని బెదిరింపులకు గురిచేస్తున్నారని జగన్ పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ సభ్యులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్ జిల్లాలలో ఆమాయక ఆదివాసీ ప్రజలను పోలీస్ స్టేషన్‌లకు పిలిచి, బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో పేర్కొన్నారు.

# కేయూ స్నాతకోత్సవం ఏర్పాట్లు పూర్తి

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :*

ఈనెల 7వ తేది (సోమవారం) జరుగు కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సమక్షంలో నిర్వహించిన విలేకరుల సమావేశంను విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. తెలంగాణా రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ విచేస్తారని, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐసీటీ డైరెక్టర్ డా.డీ. శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారని వీసీ వివరించారు. ఉదయం 11.00 గంటల నుంచి ప్రారంభం అయ్యే స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆర్ట్స్ ఫాకల్టీలో 60 గోల్డ్ మెడల లు, 56 పీహెచ్‌డీలు, సైన్సు ఫాకల్టీలో 161గోల్డ్ మెడల్ లు, 96 పీహెచ్‌డీలు, ఫార్మసీ ఫాకల్టీ లో 48 గోల్డ్ మెడల్ లు, 21 పీహెచ్‌డీలు, కామర్స్ అండ్ బిజినెస్ మానేజ్మెంట్ ఫాకల్టీ లో 66 గోల్డ్ మెడల్‌లు, 49 పీహెచ్‌డీలు, సోషల్ సైన్సెస్ ఫాకల్టీ లో 88గోల్డ్ మెడల్ లు, 133పీహెచ్‌డీలు, ఎడ్యుకేషన్ ఫాకల్టీ లో 25 గోల్డ్ మెడల్‌లు, 18 పీహెచ్‌డీలు, లా ఫాకల్టీ లో72 గోల్డ్ మెడల్ లు, 4 పీహెచ్‌డీలు, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫాకల్టీలో 44 గోల్డ్ మెడల్‌లు, 10 పీహెచ్‌డీలు, ఇలా మొత్తం 564 గోల్డ్ మెడల్‌లు, 387 పీహెచ్‌డీలు, ప్రధానం చేస్తునట్టు సమావేశంలో వెల్లడించారు. స్నాతకోత్సవం అక్కడమిక్ సెనేట్ సమావేశంతో ప్రారంభమవుతుందని, అనంతరం గవర్నర్, ముఖ్య అతిథి, వీసీ, రిజిస్ట్రార్, పూర్వపు ఉపకులపతులు, కంట్రోలర్, డీన్స్, పాలకమండలి సభ్యులు సెనేట్ సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో తీసుకుంటారని చెప్పారు. ఆ తర్వాత సెనేట్ సభ్యుల పొసేషన్ నిర్వహించబడుతుందని, వెంటనే బంగారు పతకాలు, పట్టాల పంపిణీ కార్యక్రమం ఆడిటోరియంలో జరుగుతుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1:15 గంటలకు స్నాతకోత్సవ కార్యక్రమం ముగియనుందన్నారు. ఈ వేడుకను అన్ని విభాగాల సహకారంతో విజయవంతంగా నిర్వహించాలనే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, కార్యక్రమ నిర్వహణ కొరకు ఒక స్టీరింగ్ కమిటీతో బాటు మొత్తం 10 సబ్ కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రతి కమిటీలో కన్వీనర్, కో కన్వీనర్‌లతో బాటు 10మంది సభ్యులు ఉన్నారని, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులతో కలిపి వేసిన ఈ కమిటీలు కష్టపడి స్నాతకోత్సవం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారని వీసీ అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బంది సహకరించి కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిలబెట్టాలని కోరారు.



## నేరాలు-దారుణాలు

## ఉగ్గంపల్లి ఆరోగ్య కేంద్రాన్ని డియంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

*చిన్నగూడూరు,జూలై5,ప్రభాతవార్త:*



మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశాడు. ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. అదే సమయంలో ఆసుపత్రికి గాయాలతో వచ్చిన పెషంట్‌కు ప్రథమచికిత్స డ్రెస్సింగ్ చేశారు. సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న నేపథ్యంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్య అధికారి ప్రవీణ్, సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## స్నాతకోత్సవం విజయవంతం చేయాలి

**- స్నాతకోత్సవాన్ని పండగలా జరుపుకోవాలి : కేయువీసీ**

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :*



విశ్వవిద్యాలయ వివిధ విభాగాలలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. విద్యార్థులతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విభాగాలు, కార్యాలయాల పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త, చిత్తూ, పోస్టర్‌లు తొలగించారు. ఈనెల 7వ తేదీ (సోమవారం)న జరిగే కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం దృష్ట్యా, జాతీయ సేవా పథకం వాలంటీర్‌లు కుడా క్లీన్ అండ్ గ్రీన్ కాంపస్‌లో నిర్వహించారు. అదేవిధంగా కమిటీ హాల్‌లో విద్యార్ధి సంఘాల నాయకులతో వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ కేయూ పండుగలా 23వ స్నాతకోత్సవం విజయవంతం చేయాలన్నారు.

## రోడ్డు ప్రమాధంతో మూగజీవి బలి

*మహబూబాబాద్ టౌన్,జూలై5,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ మున్సిపాలిటి శివారులోని పాత ఆర్టీవో కార్యాలయం ఎదురుగా గుర్తు తెలియని వాహనం పాడిఆవును ఢీకొట్టిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికల కథనం ప్రకారం పాడి ఆవు తన దూడతో పాటు నీరు త్రాగుతున్న క్రమంలో గుర్తుతెలియని బలంగా ఢీకొట్టడంతో పాడిఆవు అక్కడికక్కడే మృత్యువాత పడింది. పక్కనే తన బిడ్డ ఎటు వెళ్లకుండా మృతిచెందిన తన తల్లి వద్ద ఉండడం చూపరులను కంటతడి పెట్టించింది. వాహనదారులు రోడ్డుపై వెళ్లే సమయంలో నిదానంగా వెళ్లాలని వారి అతి వేగానికి మూగజీవి బలైపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



## డాక్టర్ రాజు నాయక్‌కు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గిరిజన నేత, తెలంగాణ ఉద్యమకారుడు అనునిత్యం విద్యార్థుల హక్కుల సాధనకై నిరంతరం పాటుబడిన గుగులోత్ రాజునాయక్ కు కేయు అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా శుక్రవారం హన్మకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆత్మీయ సన్మానం చేసి రాజునాయక్ ను అభినందించారు. యూనివర్సిటీ ఉన్నత విద్యను అభ్యసించి అర్థశాస్త్రంలో డాక్టరేట్ పొందడం ఒక గిరిజన బిడ్డగా చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ లోక్ నాయక్, మాలోత్ రమేష్ నాయక్, వెంకట్ నాయక్, మదన్మోహన్, నాను నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సాధన కమిటీకి ఘన సన్మానం

*కొత్తగూడెం టౌన్, జూలై 5 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, డా.బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ లో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కోసం మూల స్తంబాలుగా నిలువబడి నిరహార దీక్ష చేసిన అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీకి ఘనంగా సన్మానించిన దళిత, బహుజన సంఘాల జే.ఏ.సి.నాయకులు.మొదటిగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అందరివాడు,నిరహార దీక్షకు పూర్తిగా సహకరించిన లగడపాటి. రమేష్ చేతుల మీదుగా పూల దండ వేసి, ఘనమైన నివాళ్లు అర్పించిన, అనంతరం విగ్రహ సాధన కమిటీకి వేల్పుల. నరసింహరావు, సిద్దెల.రవి, సిద్దెల.తిరుమలరావు, కశిమెల్ల.రమేష్,దేపంగి. వెంకటరమణ లను పూల మాల,శాలువతో ఘనంగా సన్మానించి జై భీమ్ లు తెలిపినారు. మోదుగు జోగారావు మాట్లాడుతూ విగ్రహ సాధన కమిటీకి నిరాహాదీక్ష చేస్తున్న సమయంలో సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాల నాయకులకు, రాజకీయపార్టీ నాయకులకు, కులసంఘాల నాయకులకు, అన్ని విద్యార్థి సంఘాల నాయకులకు, మహిళా సంఘాల నాయకులకు, మున్సిపాలిటీ నుంచి సంఘీభావం తెలిపిన కౌన్సిలర్ లకు అన్ని వర్గాల వారికి పేరు, పేరున జై భీమ్, ఉద్యమ నమస్కారాలు తెలిపినారు.త్వరలో వీరందరతో కలిపి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపినారు.

## కేయు లోకి వాకర్స్‌కు అనుమతిలేదు

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 5 ప్రభాతవార్త :*

ఈనెల 7వ తేదీ (సోమవారం)న జరిగే కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం దృష్ట్యా, ఈనెల 6న (ఆదివారం), 7వ తేదీ (సోమవారం)లలో విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వాకర్లకు, ఇతరులకు ప్రవేశం నిరాకరించబడినట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం ఒక అధికారిక సర్క్యులర్ ద్వారా తెలియజేశారు. స్నాతకోత్సవ ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని ఈ ఆదేశాలను విధిగా పాటించాలని ఆయన కోరారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*బచ్చన్నపేట, జూలై 5 ప్రభాతవార్త :*

అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్ట్ పద్దతిలో భర్తీ చేయుట కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్‌పోస్టును కాంట్రాక్ట్ పద్దతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. దరఖాస్తు దారులు విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, వారికి వేతనం రూ.9750ఉంటుందని, బచ్చన్నపేట మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థినులు ఈనెల 7న సాయంత్రం 4గంటలలోపు పాఠశాలలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకి 9866379292 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

*బచ్చన్నపేట, జూలై 5 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్‌పోస్టును కాంట్రాక్ట్ పద్దతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అని కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయం పాఠశాలలో, ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్ట్ పద్దతిలో భర్తీ చేయుట దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలి, వేతనం రూ.9750 ఉంటుందని, చిల్పూర్ మండలానికి చెందిన అర్హతో గల మహిళా అభ్యర్థినులు ఈనెల7న 4గంటలలోపు పాఠశాలలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకి 9676771479 నంబరును సంప్రదించాలి అని పేర్కొన్నారు.

కాటారం వార్త

## మృతురాలి కుటుంబానికి రూ 1.75 లక్ష ల సీఎంఆర్ చెక్కు పంపిణి

చిట్యాల, జూలై 5 ప్రభాతవార్త:



మండలం లోని వెంచరామి గ్రామానికి చెందిన దాసరి రాణి క్రిమిసంహారక మందు తాగి ఆత్మ హత్య కు పాల్పడింది. నిరుపేద కుటుంబానికి చెందిన మృతురాలి కుటుంబ సభ్యులు రూ 16 లక్షల వరకు ప్రైవేట్ ఆసుపత్రిలో ఖర్చు చేశారు. దురదృష్టవశాత్తు ఆమె ప్రాణాలు కోల్పోయింది. దీంతో దిక్కుతోచని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ఆశ్రయించి, ఆర్థిక సహాయం కోసం వేడుకున్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ 1.75 లక్షల వరకు మంజూరి చేయించారు. ఈ మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో మృతురాలి కుటుంబ సభ్యులకు మంజూరైన చెక్కును అందించారు. చెక్కు మంజూరి కోసం కృషిచేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, అందుగుల రాజు లకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల, జూలై 5 ప్రభాతవార్త :



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన కంచర్ల పోషాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుమారుడు కంచర్ల రాంబాబు 2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేశారు. అతని సహచరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ 23 వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఉయ్యాల రమేష్, కలవచర్ల రాము, చిలుముల రాజేష్, ఎండి సాజిత్, గుండా తిరుపతి, గోపగాని ప్రవీణ్ కమ్మగాని బాలకృష్ణ, రాయిని శ్రీకాంత్, కంచర్ల నాగరాజు, కోడెల నరేష్, సహచర మిత్రులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

**కగారు పేరుతో చేస్తున్న మరణకాండాన్ని వెంటనే ఆపేయాలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైల శాంతి కుమార్**

రేగొండ జూలై 05 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే చర్చలు జరపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైల్ల శాంతి కుమార్ అన్నారు. శనివారం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల ద్వితీయ మహాసభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా సిపిఐ పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మార్క రామన్న ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రైతు సంఘం



గౌరవ జిల్లా అధ్యక్షుడు మామిడాల సమ్మిరెడ్డి, సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి పైల శాంతి కుమార్ లు మాట్లాడారు. పేద ప్రజల పక్షాన పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో అమాయకుల్ని, దేశ పౌరుల్ని, ఆదివాసుల్ని, మావోయిస్టు పార్టీ నాయకుల్ని హతమార్చుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం అటవీ సంపదను కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానీలకు అప్పచెప్పడం కోసం మాత్రమేనని ఆరోపించారు. ఆపరేషన్ కగారు పేరుతో చేస్తున్న మరణకాండాన్ని వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కార్యదర్శి బొమ్మ రాజు, సీనియర్ నాయకులు గుంటి చంద్రమోళి, సిపిఐ రేగొండ మండల కార్యదర్శి పెంట రవి, నాయకులు బోట్ల చంద్రమోళి, యాద బుచ్చయ్య, గుండు సమ్మయ్య, సదానందం, జాలిగాపు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ జూలై 05 ప్రభాతవార్త :



దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ గోరి కొత్తపల్లి మండలాలకు చెందిన 54 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యేగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లక్ష్యమని గుర్తు చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఆసరాగా నిలుస్తుందని అన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నమి రవి, మైస బిక్షపతి, పెట్టెం శంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, మేకల బిక్షపతి, నిమ్మల విజేందర్, పల్నాటి శ్రీనివాస్, గండి తిరుపతి, పొన్నగంటి బ్రహ్మం, కోయిల క్రాంతి, బందారి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం పై ప్రజల్లో అవగాహన పెరగాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

అవయవ దానంపై ప్రజల్లో .అవగాహన పెరగాలని మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వడానికి జీవన్ దాన్ మహాదానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ శాఖ, టీ 9 ఛానల్ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని ఆబ్బూస్ ఫంక్షన్ హాల్ లో నేత్ర అవయవ శరీర దానం పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ముఖ్య అతిధిగా పాల్గొని, అతిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అవయవ దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. సమాజానికి మంచి చేయాలనే ఆలోచన కలగాలని, అవయవ దానంతో మరికొందరి జీవితాలలో వెలుగు నింపవచ్చునని, దీనిపై ప్రజల్లో ఇంకా అవగాహన కలగాలని చెప్పారు. అవయవదానం చేసిన వారు మహాత్ములని, చిరంజీవులుగా మిగిలిపోతారని సూచించారు. ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో వైద్య విద్యార్థులు మానవ శరీరం పై ఫిజియాలజీ, అనటమి పరీక్షలు ఆచారాత్మకంగా చేయుటకు మానవ మృత దేహాల అవసరం ఎంతో ఉందని, మానవ మృత దేహాలు దానం చేయడం వల్ల వీటిని వినియోగించి మంచి వైద్యులను తయారు చేయ వచ్చునని కలెక్టర్ తెలిపారు. మనిషి చనిపోతే ఇక తిరిగి రారు, ఇక లేరు అనుకుంటారని, కానీ ఒక బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుండి 8 మందికి కొత్త జీవితాన్ని ఇస్తుందన్నారు. వేల మంది రోగులు తమకు అవసరమైన అవయవాలు సరైన సమయంలో లభించకపోవడంతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రక్తదానం చేసే విధంగానే ప్రతి ఒక్కరూ అవయవదానానికి సైతం ముందుకు రావాలని కోరారు. జీతే జీతే రక్తదానం జాతే జాతే నేత్రదాన్, దేహ్ దాన్ చేయాలన్నారు. రోగిని బ్రతికించే వాళ్ళు డాక్టర్లు దేవతలైతే అవయవ దానం చేసిన వారు దైవదూతలన్నారు .అవయవ దానం పై అవగాహన కార్యక్రమాలను ఉద్ధృతం చేయాలని కలెక్టర్ కోరారు. దాతలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, నిర్వాహకులు, అధికారులు వైద్య సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, మాట్లాడుతూ అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తాము కూడా వైద్య విద్యార్థులుగా విద్యాభ్యసించిన సమయంలో మానవ మృతదేహాలపై ప్రాక్టికల్ గా పరీక్షలు నిర్వహించడం వల్ల ఈరోజు సమాజంలో రోగులకు పరిపూర్ణంగా శస్త్ర చికిత్సలు చేయగలుగుతున్నామన్నారు. నేటి వైద్య విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ గా శస్త్ర చికిత్సలు నేర్పడానికి మానవ పార్థివ దేహాలు ఎంతో అవసరమని అన్నారు. అవయవ దానం చేయుటకు అంగీకరించడం, బ్రెయిన్డెడ్ అయిన వారి శరీరాలను ముందుకు వచ్చి మెడికల్ కాలేజీలకు ఇవ్వడం మంచి పరిణామం అని, దీని ద్వారా గొప్ప డాక్టర్లను తీర్చిదిద్దడం తో పాటు దైవం కూడా అనుగ్రహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అవయవ దానం చేయుటకు అంగీకరించిన వారికి శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావుకేఎంసీ, ఎంజీఎం నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి డాక్టర్ చిలుక మురళి డాక్టర్ మోహన్ దాస్, డాక్టర్ కూరపాటి రమేష్, ప్రభుత్వ సూపరిండెంట్ డాక్టర్ భరత్ కుమార్, మైదం రాజు తహసీల్దార్ ఇక్బాల్, నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ

రేగొండ జూలై 5 ప్రభాతవార్త :

ఇటీవల తాడిచెట్టు ప్రమాదంలో మృతి చెందిన సాయిలు కుటుంబాన్ని ఎమ్మెల్సీ, ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ఒరగంటి సాయిలు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని శనివారం సిరికొండ మధుసూదనా చారి పరామర్శించి ఓదార్చారు. ప్రమాద



వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నుండి ఏదైనా సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు లెంకల రాజిరెడ్డి, సూర నరసింహారావు, బింగి బిక్షపతి, బుర్గుల ప్రభాకర్, రావుల తిరుపతి, లెంకలపల్లి సంతోష్, కందకట్ల రాజు, మాదగాని సురేష్, మాదగాని విజయ్, ఉకంటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

జులై 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షి ణ చేయాలనుకునే భక్తులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. అరుణాచలంలో జులై 10న జరిగే గిరి ప్రదక్షి ణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ను వరంగల్1 డిపో నుండి ఏర్పాటు చేయడము జరిగింది అని అన్నారు. సర్వీసు నంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు జులై 8 న మధ్యాహ్నము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి జులై 9 వతేదీ ఉదయము 06:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనము మరియు మధ్యానము 01:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి మ్మ అమ్మవారి దర్శనం అనంతరం సాయంత్రం 07.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది అని అన్నారు. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షి ణ పూర్తయిన తర్వాత 10/07/2025 తేదీ మధ్యానము అరుణాచలం నుంచి బయలుదేరి 11/07/2025 తేదీ ఉదయము శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం బీచుపల్లి హనుమాన్ ఆలయం దర్శనం అనంతరం హన్మకొండ కు చేరుకుంటుంది అని అన్నారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీ.జి.ఎస్.ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.5000 గా పిల్లలకు రూ.3500 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు టోలు టాక్సులు మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది అని అన్నారు. అరుణాచల గిరి ప్రదక్షి ణ కు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్ స్టేషన్ నుండి ప్రయాణించే భక్తులు ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షి ణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఈ అరుణాచల గిరి ప్రదక్షి ణ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.5000 గా పిల్లలకు రూ.3500 గా సంస్థ నిర్ణయించింది. వరంగల్, హనుమకొండ, కాజీపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్ తో పాటు సమీప టీ.జి.ఎస్.ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9063407493, 7780565971, 9866373825, 9959226047 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు' అని టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు.




### ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జాతీయ ఎస్సీ కమిషన్‌సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

ప్రభాతవార్త సుబేదారి జులై 5 :

ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను, భోజనాన్ని అందించాలని మధ్య దళారులకు భయపడి వారికి మామూలు ఇవ్వకూడదని ఇవ్వడం వల్ల పిల్లలకు నాణ్యమైన భోజనం అందించలేకపోతున్నారని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ అన్నారు. శనివారము హనుమకొండ నగరంలోని జులైవాడలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. జులైవాడ హాస్టల్ ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు బోధన అందించారని కానీ వారిని ఉన్నత స్థానంలో నిలపడంలో ఉపాధ్యాయుల బృందం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీవో రమేష్ రాథోడ్, ఐటిడిఎ ఏపీఓ వసంత్ జాదవ్, హనుమకొండ డిటిడిఓ ప్రేమ కళ, వరంగల్ డిటిడిఓ సౌజన్య, హెడ్మాస్టర్ రమాదేవి, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, బిఆర్ ఎస్ నాయకులు మునావత్ నరసింహ నాయక్, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్, మాజీ ఎంపిటిసి సోము, బిజెపి రాష్ట్ర నాయకులు మాలోతు నాను నాయక్ , మాజీ ఎంపిటిసి మదన్ ,శేయా విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్, జి బి ఎస్ ఎస్ కోశాధికారి, కార్యదర్శిగుగులోత్ తిరుపతి, గుగులోతు వినేష్ విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై సానుకూల స్పందన

## టీ. జీ.వో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస్‌టి ఎన్ జి ఓ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారాం జగదీశ్వర్



జులై 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఉద్యోగుల సమస్యలపై సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు టీ. జీ.వో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ , టి ఎన్ జి ఓ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారాం జగదీశ్వర్, టి జి వో సీనియర్ నాయకులు, ప్రణాళిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ టీ జీ ఓ అధ్యక్షులు కొంగర సామ్యేల్ పదవీ విరమణ అభినందన సభ హనుమకొండ లో ని అసుంత భవన్ లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరి మాట్లాడుతూ హక్కు ల సాధన కోసం పోరాటానికి సిద్ధంగా వుండాలి అన్నారు. టి జి ఇ జే ఏ సి ని పునరుద్ధరించామన్నారు. జేఏసీ ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి సమర్పించిన 57 డిమాండ్లలో ఒక్కొక్కటిగా సాధించుకుంటున్నామని రాబోయే రోజులలో మిగతావి కూడా సాధించుకుంటామని చెప్పారు.శ్రీ మారం జగదీశ్వర్ గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నుండి కొన్ని శాఖలలో కొత్త పోస్టులు మంజూరు చేపించుకోవడం జరిగిందని, మనం సంఘటితంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుత ాయన్నారు. ఉద్యోగానికి న్యాయం చేస్తూ, ఉద్యోగుల సమస్యలపై పని చేయడం అభినందనీయం అని, గెజిటెడ్ అధికారుల సమస్యల పై అహర్నిశలు పనిచేసారని సభాధ్యక్షులు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎన్నమనేని జగన్మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాల అధికారులు జూన్ 30న పదవి విరమణ పొందిన శ్రీ సామ్యూల్ సేవలను దృష్టిలో పెట్టుకొని టీజీవో అసోసియేషన్లో, మరియు టీఎన్జీవోస్ యూనియన్ లో చాలా సంవత్సరాలు సేవలందించినందుకు, ప్రణాళిక శాఖలో 36 సంవత్సరాలు విధులు నిర్వహించినందుకు శ్రీ సామ్యేల్ ని ఘనంగా సన్మానించారు.టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో టిజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, హనుమకొండ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వరంగల్ కార్యదర్శి ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, కిరణ్ కుమార్, కోల రాజేష్, ఆస్నాల శ్రీనివాస్, రామారావు, శ్రీరామ్ రెడ్డి, శ్రీనేష్, హరికృష్ణ, ములుగు జిల్లా అధ్యక్షులు సంపత్రావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రఫీ, భూపాలపల్లి కార్యదర్శి సునీల్, జీవన్, టీఎన్ జీవో హనుమకొండ నాయకులు ఆకుల రాజేందర్, సోమయ్య, రామ్ కిషన్, వేణుగోపాల్, సదానందం, బూరుగు రవి, దశరథ్, ఎంపిడివో ల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, రఘుపతి రెడ్డి, దాస్యా నాయక్, ఓలు రాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, జూలై 5, ప్రభాతవార్త

ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేసారు. మండలంలోని కాట్రపల్లి, అర్పనపల్లి, ఉప్పరపల్లి గ్రామాల గుండా ప్రవహించే వట్టెవాగు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా కొంతమంది ఈ దందాను నడిపిస్తున్నారన్నారు. ఒక్కో ట్రిప్పుకు రూ.5 వేల నుండి రూ.6 వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఒకపక్క ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ఇస్తామని చెపుతుండగా మరోపక్క ఇదే అదనుగా కొంతమంది అక్రమంగా వాగులో నుండి ఇసుకను తోడి యథేచ్చగా వ్యాపారం చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కొరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారులు వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరారు

# 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ జయప్రదం చేయండి

జులై 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఐనవోలు మండల కమిటీ సమావేశం గాదె కుమారస్వామి అధ్యక్షతన వెంకటాపూర్ గ్రామంలో జరిగినది.సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి, దబ్బెట యాకయ్య లు హాజరై మాట్లాడుతూ..... జులై 9న కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వమే నిధులు కేటాయించాలని పంచాయతీ సిబ్బందికి 2 వ పిఆర్ సి పరిధిలోకి తీసుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని చట్టబద్ధమైన పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలతో సహా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని పంచాయతీ సిబ్బందికి ఉరి తాడుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధాన రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శి గా నియమించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు మరియు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఒక్కరోజు సమ్మెలో భాగంగా జూలై 9న సమ్మెలోకి వెళుతున్నామని ఆరోజు సమ్మెలో కార్మిక వర్గం అంతా మండల కేంద్రాలలో జరిగే బందులో పాల్గొని ర్యాలీలతో నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంల ప్రశాంత్, భాస్కర్, ఎలీషా, కొమురమ్మ, పూల రజిత తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కూతురుకు ఆర్థికసాయం

కేసముద్రం, జూలై 5, ప్రభాతవార్త

కేసముద్రంకు చెందిన తమ మిత్రుడు గాండ్ల అశోక్ అతని భార్య మృతితో వారి కూతురు శివానిని చదివించే బాధ్యతను తీసుకున్న చిన్ననాటి స్నేహితులు ఈ విద్యా సంవత్సరం కూడా చిన్నారికి ఆర్థికసాయ మందించారు. తల్లిదండ్రుల మృతి తర్వాత నర్సంపేటలోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్న శివానిని ఆరు సంవత్సరాలుగా ఓ ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నామని, ఈ విద్యా సంవత్సరం కొత్తగా మరో పాఠశాలలో చేర్పించి స్కూల్ ఫీజు, వ్యాను ఫీజు, నోటుపుస్తకాల కొరకు శనివారం రూ.40వేలు మిత్రబృందం (1996-97 ఎస్ఎస్‌సి బ్యాచ్) పక్షాన అందజేసినట్లు ఓమ సంతోష్, జలగం అనిల్ తెలిపారు..

# పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్ లు

జులై 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కొత్తగా నాలుగు కార్మిక కోడులను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిందని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జక్కుల రాజుగౌడ్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి దయాకర్, టి ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మామిడి శ్యాంసుందర్ అన్నారు. శనివారం హనుమకొండ రామ్ నగర్ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కూర వెంకట్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, అధ్యక్షతన జాతీయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాగుల రమేష్, రాజుగౌడ్, గంగుల దయాకర్, మామిడి శ్యాంసుందర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకొని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాలను సులభతరం చేసి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయడం కోసమే నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చారని వాటిని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జులై 9 వ తేదీన జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింపజేసి 210 దినాలు 800 రూపాయల కూలీని పెంచాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు..జాతీయ సమ్మెను జయప్రదం చేయడంలో భాగంగా జులై ఏడవ తేదీ సోమవారం వెయ్యిస్తంభాల గుడి నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జులై 9న సమ్మెలో భాగంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుండి కలెక్టరేట్ వరకు వేలాది మందితో కార్మిక మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని వేలాది మంది కార్మికులు ప్రజలు పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అలకుంట యాకయ్య బానోతు వెంకన్న, ఎన్ ఓదెలు, మైమూద్ ఖాన్, డి భాను నాయక్ లు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు,జిల్లా అధికారిక వాట్స్ యాప్ ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

విపత్కర పరిస్థితులలో తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెం. 18004257109 ఏర్పాటు. ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్ ను సబ్స్క్రైబ్ చేసుకొని సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ 18004257109 ల్యాండ్ లైన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమయమైయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని



ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే వాగులు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## పైడాకుల అశోక్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ కి పిర్యాదు**

**ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్**

**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పార్టీ మీటింగ్లలో అలాగే సోషల్ మీడియా గ్రూపుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేస్తున్నారని ఆధారాలతో సహా ఈరోజు బిఆర్ఎస్ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోకిల మహేష్ ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ కి యువత నాయకులతో కలిసి వినతి పిర్యాదు అందజేశారు. పైడాకుల అశోక్ చర్యల వల్ల, రెచ్చగొట్టే మాటల వల్ల ములుగు జిల్లాలో శాంతి భద్రతల సమస్య తలెత్తే విధంగా ఉందని కాబట్టి అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని శాంతిభద్రతలను కాపాడాలని ఎస్పీ కి తెలిపారు.ఈ మధ్య జరుగుతున్న వరస సంఘటనలను రమేష్ మరణ విషయాన్ని అలాగే ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని కొద్ది రోజుల క్రితం చల్వాయి గ్రామంలో చల్లా రమేష్ మృతికి గల కారణాలను ఎస్పీకి దృష్టికి కోకిల మహేష్ తీసుకెళ్లారు.ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తం తరిమికొడతాం



అంతు చూస్తాం ఇలాంటి పదాలు వాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఖచ్చితంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎవరైనా కూడా అదుపు చేస్తామని అవసరమైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపినట్లు కోగిల మహేష్ వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు బొమ్మినేని సురేష్ రెడ్డి, చిగురు దేవేందర్ పాల్గొన్నారు.

## స్కెలాప్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి

**రైతు సంఘం నాయకులు జి.రవిగౌడ్ బ్యాంక్ మేనేజర్ కు ఆత్మీయ సన్మానం**



**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** ములుగు మండలం జంగాలపల్లి లోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ బాబు ని రైతు సంఘం ఆధ్వర్యంలో మొదటి సారి కల్సిన సందర్భంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం ములుగు మండల నాయకులు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ స్కెలాప్ ప్రకారం రైతు లకు రుణాలు ఇవ్వాలని ఈ బ్యాంక్ పరిధిలో 7 గ్రామ పంచాయతీ ల పరిధిలో ని రైతులు ఈ బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకుంటున్నారని అందరికి పట్టాలు లెనందున పహాణి నకల్ ద్వారా గతం లో ఇచ్చిన విధంగా రైతు లందరికి పంట రుణాలు యధావిధిగా ఇవ్వాలని చూసించడం జరిగింది. మేనేజర్ సానుకూలంగా స్పందించి రైతు లకు నిరంతరం సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గుట్ట మీది ముసలయ్య ఆలయా ప్రచార కార్యదర్శి గుండ మీది వెంకటేశ్వర్లు. అల్లెం కృష్ణ మూర్తి. ఈక శ్రీనివాస్. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ కు విద్యార్థులు దూరంగా ఉండాలి మేకల మహేందర్, స్వామి దాస్

***ములుగు, జూలై 5, ప్రభాతవార్త :***



జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో బండారుపల్లి గ్రామం లోని తెలంగాణ రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, ర్యాగింగ్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, ఒక విద్యార్థి వలన మరో విద్యార్థికి తన మాట వల్లకానీ, ప్రవర్తన వల్లకానీ మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెట్టడం ర్యాగింగ్ కిందికి వస్తుందని, ర్యాగింగ్ జోలికి వెళ్ళోద్దని, విద్యార్థి దశ ఎంతో విలువైనదని, మంచిగా చదవుకొని బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని సూచించారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యాహక్కు చట్టం మరియు బాల్యవివాహ నిరోధకచట్టం గురించి వివరించి ఉచిత న్యాయం ఎలా పొందాలో చెప్పారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమృత రెడ్డి, అధ్యాపకులు ఏ. రాజేష్ కుమార్, బి. శ్రీనివాస్, ఎం. రాము, ఎం. రామనీల మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మావోయిస్టుల పేరు మారో లేఖ వైరల్

***ములుగు జిల్లా బ్యూరో ప్రభాకర్ వార్త,***


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

మావోయిస్ట్ పార్టీ తెలంగాణా రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన చక్కర్లు కొడుతోంది. మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ అలియాస్ బడే చొక్కారావు లొంగుబాటుపై వస్తున్నా వార్తలు అవాస్తవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. దామోదర్ లొంగి పోతాడనే మీడియా వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నది ఆ లేఖ సారాంశం.పోలీసులే ఉద్దేశపూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలు ఆ లేఖలో ఉన్నాయి.. దామోదర్ లొంగి పోతున్నట్లు, ఎన్కౌంటర్ లో చనిపోయినట్లు గతంలో కూడా అనేకసార్లు ప్రచారం చేశారన్నారు. విప్లవ ప్రజలను గందరగోళపరచడానికి మానసిక యుద్ధంలో భాగంగా ఈ దుష్ప్రచారం జరుగుతోందని లేఖలో పేర్కొన్నారు. కాగా తమ పార్టీ పేరుతో మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటనతో తమకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు.ఆపరేషన్ కగార్ అంశంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ వైఖరిని వెల్లడైందని,ఆపరేషన్ కగార్ ను తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని అన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశాల కరపత్రాల విడుదల.

***ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,***



జవహర్ నవోదయ విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాలను శనివారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్.మహేందర్ జి తన ఛాంబర్లో ప్రిన్సిపాల్ బి.పూర్ణిమతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతూ మే 1, 2014 నుండి జూలై 31, 2016 మధ్య జన్మించిన విద్యార్థులు ఎంపిక పరీక్షకు అర్హులు అన్నారు.వరంగల్ మామూనూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 202627 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు 13 డిసెంబర్ 2025 నాడు ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు.విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3, 4వ తరగతులు చదివి ఉండాలన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు జూలై 29వ తేదీలోగా ఆన్లైన్‌లో www.navodaya.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు హెల్ప్ లైన్ 9110782213, 7993263431 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు గిరిజనులకు అందాలి

**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన ప్రజానీకానికి అందేలా చర్యలు తీసుకోవాలని బూరుగుపేట టిఆర్ఎస్ నాయకులు, మేకల చంద్రమోళి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ, గిరిజనులు ఆర్థిక సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. గిరిజన రైతులకు ఉచితంగా విత్తనాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన గిరిజనులందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు యూరియా కొరత ఏర్పడిందని యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు అవగాహన లేని ఆరోపణలు చేయడం మానుకోవాలి

### వెంకటాపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు

వెంకటాపురం టౌన్ ప్రభాతవార్త: ..

నిజాలను నిర్భయంగా రాసిన పత్రికలపై ఎలక్ట్రానిక్ మీడియా వాళ్లపై అధికారులపై అమాయక ప్రజల ప్రాణాలు తీస్తున్న... కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు.ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి మూడు ప్రాణాలు.. ఆనాడు కావిరి నాగేశ్వరావు. రైతు తోలం నాగేశ్వరరావు నిన్న చుక్క రమేష్, జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి , ఇంకా ఎంతోమంది మీ బాధితులు ఉన్నారు ఇదంతా అబద్దాలా విషయం అని మీకు తెలియదా మీరు చూడలేదా..కళ్ళు ఉండి చూడలేక పోతున్నారా?..పసపు పచ్చ కాంగ్రెస్ కు, మూడు రంగుల కాంగ్రెస్ కు, మీరు చేసే ఇసుక మాఫియా భూ దందాలు జర్నలిస్టులపై దాడి అధికారులను బెదిరించడం అధికారులను ట్రాన్స్ఫర్ చేయించడం ఇది కాంగ్రెస్ పార్టీ నైజం....ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు మీ ఆటలు మీ...మధ్య గ్రూప్ రాజకీయ లతో మీ కుంపటి మధ్య లో మా బిఆర్ఎస్ పార్టీ నీ లాగడం మీ అవగాహన లేని రాజకీయ నీతి కి నిదర్శనం అని.కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రతిపక్ష నాయకులపై నిందారోపణలు చేయడం సిగ్గుచేటు..బిఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు..అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్



నాయకులు ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని హితువు...ములుగులో బిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో ప్రజలకు తెలుసు నని కాంగ్రెస్ నాయకులకు ఈ విషయం చెప్పాల్సిన అవసరం లేదన్నారు...స్థానిక సంస్థల కోసమే కాంగ్రెస్ పార్టీ డ్రామా.... ప్రజాపాలన అని చెబుతూనే కాంగ్రెస్ పాలనలో పథకాల విషయంలో పేదలకు అన్యాయం...బిఆర్ఎస్ ప్రభుత్వంలో ములుగు జిల్లాకు జిల్లా కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, చెప్పుకుంటూ పోతే మరెన్నో అభివృద్ధి తెచ్చిన ఘనత బీఆర్ఎస్ దే... ..గత పది సంవత్సరాలలో ములుగు జిల్లాకు 5 వేల కోట్ల రూపాయలు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ దే గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ నాయకులకు ఉందని అన్నారు.. ..కాంగ్రెస్ నాయకులు అనవసరమైన విషయాల మీద ప్రతిపక్ష నాయకుల పై నిందలు వేస్తే సహించబోమని ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని తెలుసుకోవాలి

# ములుగు జిల్లాలో పొలిటికల్ వార్....

# కాంగ్రెస్, బిఆర్ఎస్ ల మధ్య మాటల యుద్ధం

### విమర్శలు ప్రతి విమర్శలతో వేడెక్కిన రాజకీయం

**ములుగు, జూలై 5, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య రోజు రోజుకు మాటల యుద్ధం పెరుగుతుంది. జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీలైన టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య రాజకీయ యుద్ధ వాతావరణం నెలకొంది. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల అమలుపై గత కొద్ది నెలలుగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన టిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ అదే స్థాయిలో సమాధానం చెబుతూ వచ్చింది. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భారీ అక్రమాలు జరగాయంటూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై విమర్శల హరిశం గుప్పించింది. దీనిని తిప్పి కొట్టేందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం పత్రిక ముఖంగా విమర్శలు చేపట్టి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించింది. అటు బిఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరికొకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటూ ఎవరికి వారు తమదే పైచేయిగా భావిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంత్రి సీతక్క ములుగు జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 3500 ఇండ్లతో పాటు అదనంగా మరికొన్ని ఇండ్లను మంజూరు చేయించి పేదలకు అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో గ్రామాలకు జనాభా దామాషాను బట్టి 15 నుండి 25 వరకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరిగింది. అయితే ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే కేటాయించారని అర్హులు ఎవరు లేరని, అనర్హులకు ఇల్లు కేటాయించడం ఎంతవరకు సమంజసం అని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమరి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి తాడ్వాయి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలలో ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదే మండలంలో జరిగిన అక్రమాలపై పత్రిక విలేకరులు కథనాలు రాయడంతో జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంధ్రజ్యోతి విలేకరిపై భౌతికదాడికి పాల్పడ్డారు. దీనితో జిల్లాలో కాంగ్రెస్ పార్టీపై పలు విమర్శలు వెల్లువెత్తాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు అందడంతో కాంగ్రెస్ పార్టీలో మరో అలజడి మొదలైంది. దీనికంతటికి కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అని వారే కావాలని ఇదంతా చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు దుమ్మెత్తి పోశారు. ఈ నేపథ్యంలో గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన రమేష్ అన్న యువకుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ పార్టీని అబాసు పాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణలో భాగంగా అతడి సెల్ ఫోన్ ను తీసుకొని డాటా అంత సేకరించి తిరిగి అప్పజెప్పడం జరిగింది. తనపై తప్పుడు కేసు నమోదు చేస్తున్నారని ఆందోళన చెందిన యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటనతో ములుగు జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవిందరావుపేట, ఎటురూనాగారం మండల కేంద్రాలతో పాటు ఆయా మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలోని బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని వదిలివేశారు. ఇదిలా ఉంటే బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జెడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నాయకత్వంలో ములుగు నియోజకవర్గంలో ఈనెల ఏడవ తేదీన ప్రజా నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన నిరసన కార్యక్రమం ఆపేది లేదంటూ ఆ పార్టీ వర్గాలు స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మాజీ మంత్రులు హాజరుకానున్నారు. కాగా ఇదిలా ఉంటే బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కోకిల మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం కోస మెరుపు.

# ఆదివాసి బిడ్డ పై అబద్ధపు ప్రచారాలు

### కాంగ్రెస్ నాయకులు మురుకుంట్ల నరేందర్.

మంగపేట జూలై5, ప్రభాత వార్త.

అనగారిన వర్గాలకు చెందిన ఆదివాసి బిడ్డ ని మంత్రిగా చూడలేక అడ్డగోలు మాటలు మాట్లాడటం సరికాదు అని అన్నారు. జిల్లా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ విజలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మురుకుట్ల నరేందర్. అన్నారు. ములుగు నియోజక వర్గంలో ఎన్నడూ లేని విదంగా దళిత గిరిజన వాడల్లో అభివృద్ధి పనులు చేస్తున్న ఆదివాసి మంత్రి సీతక్క పై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని. నరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ములుగు జిల్లాలో చేసి చూపిస్తున్న సీతక్క ప్రజలలో లభిస్తున్న ఆదరణను తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు అడ్డగోలు ఆరోపణలకు దిగుతున్నారని మండిపడ్డారు. ఏటూరునాగారం మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయడంతో పాటు ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసిందని మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించడం వంటి అభివృద్ధి పనులు చేసింది సీతక్క కాదా అని ప్రశ్నించాడు. బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో ఎన్నడు లేని అభివృద్ధిని సీతక్క ఒక సంవత్సర కాలంలో నే చేశారని తెలిపాడు. కొందరు దొరలు వారి రాజకీయ లబ్ధికొసమే అమాయకపు ప్రజలని రెచ్చగొట్టి సీతక్క పై నిందలు మోపుతున్నారని అన్నాడు. సద్విమర్శలు చేస్తే పర్వాలేదని కానీ ఓర్వలేక నీచపు రాజకీయాల కోసం విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. సీతక్క పై చేస్తున్న అసత్యపు ఆరోపణలు చూస్తుంటే జిల్లా అభివృద్ధిని ఆపడానికి దొరలు కంకణం కట్టుకున్నట్లు అనిపిస్తుందని అన్నాడు. సీతక్క పై పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్న సమ్మక్క తల్లి వారసురాలిని అని చెప్పుకునే బిఆర్ఎస్ మహిళా నాయకురాలి పరిపాలనలో ములుగు జిల్లాలో ఎంతమందికి ఇల్లులు ఇచ్చారో చెప్పాలన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో మంజూరు అవుతున్న ఇల్లులు ఆపాలని రోడ్డెక్కి మరి నిరాధారమైన నిందలు వేస్తూ నిరుపేద దళిత ఆదివాసి ప్రజల జీవితాలతో బి ఆర్ ఎస్ నాయకులు చెలగాటం ఆడుతున్నారని నరేందర్ మండిపడ్డారు. కేవలం స్థానిక ఎన్నికల కోసం మళ్లి పదవి పీఠం ఎక్కాలానే ఆశతో సీతక్కపై జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు అశోక్ పై అక్కసుతో చేస్తున్న అసత్యపు ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని వారే బి ఆర్ ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెబుతారని నరేందర్ హెచ్చరించాడు.మీరు జిల్లా లోని దళిత, ఆదివాసి, అట్టడుగు ప్రజల అభిరివృద్దిని అడ్డుకునే ద్రోహులుగా మిగిలిపోతున్నారని అన్నారు.

# ఏటూరునాగారం వార్త

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు

### ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల పరిశీలన





**ప్రభాతవార్త, వెంకటాపూర్ (రామప్ప):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన శనివారం మండలంలోని రామాంజ పూర్ శివారులోని చెంచుకాలనీ లో గల బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలించారు. అదేవిదంగా మధ్యాహ్న సమయంలో గురుకుల పాఠశాల విద్యార్థులతో కలసి భోజనం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్షాకాలంలో పిల్లలకు ఎలాంటి సమస్యలు రాకుండా తాగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థుల పట్ల నిరక్ష్యంల్ల వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని, అదేవిదంగా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్లటం జరుగు తుందని అన్నారు. పౌష్టికాహారంతో పాటు స్వచ్ఛమైన తాగునీటిని అందిం చాలని, విద్యార్థులు జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పలకలు, పుస్తకాలు అందించిన జ్వాలా యూత్

మంగపేట జూలై5, ప్రభాతవార్త,



జ్వాలా యూత్ ద్వారా కట్కూరి (బచ్చుపల్లి) మనోజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమలాపురం ఒడిశా కాలనీ లో ఉన్నటువంటి అంగన్వాడి పాఠశాల లో 25 మంది పిల్లలకు పలకలు,బుక్స్, పెన్సిల్స్,కంపాక్స్,చాక్ మార్స్ ,రబ్బర్స్, బలపాలు,చాక్లెట్స్,బిస్కెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్,ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్,గౌరవసలహాదారులు మునిగాల వెంకటేశ్వర్లు,టీచ్చర్ రజిత గారు మరియు ట్రస్ట్ సభ్యులు నగేష్,తేజ,సమ్మరావు,ఇంత్యాజ్, పాల్గున్నారు అలాగే మనోజ్ కుమార్కి పుట్టినరోజు శుభాకాంక్షలు ట్రస్ట్ తరుపున తెలియజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ , ప్రధానకార్యదర్శి నరేష్ , రాకేష్ లు మాట్లాడుతూ ఎవరైనా ఇలాంటి శుభకార్యాలు జరుపుకునేవారు మా ఈ జ్వాలా ట్రస్ట్ కి సహకరించినచో ఇలాంటి బీదవారికి మీ పేరు మీద ఎన్నో కారిక్రమాలు చేపడతామని పత్రిక ప్రకటన ధ్వారా తెలియజేశారు మాకు సహకరించే దాతలందరికి పేరు పేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..

# బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

**నల్లబెల్లి, జూలై 5, ప్రభాతవార్త**

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శనివారం నల్లబెల్లి మండలంలోని 9 ప్రధాన కులాల నేతలంతా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి, వైనాల వీరస్వామి, భోగభద్రయ్యలతో కలిసి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ దేశంలోని బీసీ కులాలు తమ శారీరక శ్రమ ద్వారా చేస్తున్న ఉత్పత్తిపై హక్కుల ఏకుండా నాలగవ శ్రేణి పౌరులుగా ఓటర్లుగా మాత్రమే చూస్తున్న అగ్రవర్ణ ఆదిపత్య కులాలు మాత్రం రాజ్యాధికారం అనుభవిస్తూ రాష్ట్రంలో, దేశంలోని పాలకులందరూ పన్నుల భారాలు మోపుతూ, దేశ సంపదను బహుజనులకు దక్కకుండా చేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు విద్యా వైద్యం, ఉపాధి అవకాశాలు దక్కుండా కుట్ర చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో తెలంగాణ



ప్రభుత్వం చేసిన స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను మోడి ప్రభుత్వం ఆమోదించకుండా కాలయపాన చేస్తుండగా ఇది సాకుగా చూపిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్థానిక ఎన్నికలు జరపకుండా గ్రామ పాలనను కుంటు పడేస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు సీలింగ్ ప్రకారం 50 ఉండాల్సిన విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు ఆగమేఘాల మీద తీసుకువచ్చిన మోడి ప్రభుత్వం బీసీలకు ఎందుకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం సకల రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వటానికి గత పదకొండు సంవత్సరాలుగా కృషి చేయలేదన్నారు. 2019లో తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు గుట్టుచప్పుడు కాకుండా తెలంగాణ ప్రభుత్వం కూడా అమలు చేసిందంటే అగ్రవర్ణపు పాలకులంతా ఒక్కటే అని తేలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, సామల లక్ష్మీనారాయణ, బొద్దుల నర్సయ్య, కొండ్లె అశోక్, బొద్దుల దశరథం, ఉడుత వీరన్న, మాటూరి హరీష్, బాషబోయిన సమ్మయ్య, భూస కుమారస్వామి, బత్తిని మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడ్డ దొంగల ముఠా అరెస్టు

**నర్సంపేట, జూలై 5, ప్రభాతవార్త**

డివిజన్‌లోని పలు గ్రామాలలో తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను నర్సంపేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్ వెల్లడించారు. దొంగతనానికి పాల్పడిన వారితో మొత్తం 7గురు ఉండగా ఆరుగురిని అరెస్టు చేశామని మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. దొంగతనాలకు ఖానాపురం మండలానికి చెందిన కొమ్మూరి






రాజేష్ ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిపారు. అతనితో పాటు నర్సంపేట కుమ్మరికుంట కాలనికి చెందిన వల్లెంకి అక్షయ్‌కుమార్, స్నేహనగర్‌కు చెందిన జట్టి అక్షయ్, ఇదే కాలనికి చెందిన నిరుపెల్లి సాయిరామ్, నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన మాంకాల ఉదయ్, ఖానాపురం మండలం టేకులతండాకు చెందిన ఎండి.సుభానిలను అరెస్టు చేయగా నర్సంపేటకు చెందిన అలువాల విపిన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరు పగటి సమయాలలో స్కూటిబండిపై తిరిగి తాళం వేసిన ఇండ్లను గమణించి రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడే వారన్నారు. వీరి నుంచి 13 తులాల బంగారం, 30 తలాల వెండి నగలు రూ.2వేల నగదు స్వాధీనం చేసుకున్నామన దొంగలించిన సొత్తు విలువ రూ.19లక్షల 20వేలు ఉంటుందన్నారు. అదేవిధంగా వీరి నుండి ఒక ఆటో, యమహ బండి, టివిఎస్ స్కూటి, ఒక ల్యాప్‌టాప్ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు రాత్రి వేళల్లో ఇంట్లో ఎవరు లేనిది చూసి ఇంట్లో చొరబడి బీరువా తాళాలు పగులగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుల్లో హాజరు పరువనున్నట్లు తెలిపారు. డీసీపీతో స్థానిక ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐలు రఘుపతిరెడ్డి, సాయిరమణ, ఎస్ఐలు గూడ అరుణ్, రవికుమార్‌లు ఉన్నారు. దొంగలను పట్టుకోవడంలో చొరవ చూపిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డులు ఇచ్చారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలి

## -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార ప్రశాంత్

**నర్సంపేట, జూలై 5, ప్రభాతవార్త**

ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వీడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గత ఆరు సంవత్సరాల కాలంగా ఫీజు రియంబర్స్‌మెంట్,స్కాలర్షిప్స్ 8000కోట్ల బకాయిలను విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర




సహాయ కార్యదర్శి యార ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఫీజు రియంబర్మెంట్,స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అద ఎవరి భిక్ష కాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని ఈ సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉండటం ద్వారానే ఈ సమాజాభివృద్ధి సాధిస్తుందని అన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి 8000 కోట్లు ఫీజు రియంబర్స్‌మెంట్,స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పైస గణేష్, బానోతు వినోద్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వై కార్తీక్, తరుణ్, తరుణ్‌కిరణ్, కిషోర్, సుమన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సహకారం అవుతుంది

## -పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**నెక్కొండ, జూలై 5, ప్రభాతవార్త**



ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల సొంతింటి కల సహకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలం అప్పలరావుపేట మడిపల్లి గొట్లకొండ గ్రామాలలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు అనుమతిపత్రాలను టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా తిరుమల్ చౌహాన్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కెవి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి డీజీ పాఠశాలలో వృక్షాబంధన్ వేడుకలు

**నర్సంపేట, జూలై 5, ప్రభాతవార్త**




పట్టణంలోని గీతాంజలి డీజీ ప్రైమరీ పాఠశాల యందు వృక్షాబంధన్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో 4వ తరగతి చదివే విద్యార్థులందరు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత అందరు చెట్లను పెంచాలి వాటిని సంరక్షించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా 5వ తరగతి విద్యార్థులందరు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తానని చెప్పి ప్రతిజ్ఞ చేసి దానికి రాఖీని కట్టారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ఛైర్మన్ వేములపల్లి సుబ్బారావు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, మిథున్, సౌజన్యరావు, పీఈటీలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**బయ్యారం,జూలై5,ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలోని కోట్లతండాలో విద్యుత్‌షాక్‌తో బానోత్ అశోక్ చెందిన పాడి ఆవు శనివారం మృతిచెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తమ పాడి ఆవులను రోజు మాదిరిగా బయటకు మేతకు తీసుకెళ్లగా గాలి దుమారానికి విద్యుత్ వైర్లు తెగి కిందపడగా మేత మేస్తూ వెళ్లిన ఆవుకు ప్రమాదవశాత్తు తగులడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందిందని రైతు అశోక్ తెలిపారు. దీనిపై ఏఈ సుమన్‌ను వివరణ కోరగా గత రెండు రోజుల నుండి గ్రామంలో వ్యవసాయ మోటార్ల విద్యుత్ లైన్‌పనులను విద్యుత్ సిబ్బంది పనులు చేస్తున్నారని గాలిదుమారానికి విద్యుత్ వైర్లు కిందపడడంతో విద్యుత్‌షాక్ వచ్చినట్లు తెలిపారు. ఈ ఘటనలో కప్పలు, తాబేళ్లు కూడా మృత్యువాత పడ్డాయన్నారు.



# నగర శానిటేషన్ విధానాలు ఆదర్శంగా నిలవాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**అన్ని వార్డుల్లో కంపోస్టు యూనిట్ లు ఏర్పాటు చేయాలని ఆదేశం**

**నమస్తే కార్యక్రమం పై శానిటరీ ఇన్స్పెక్టర్లు అవగాహన కలిగించాలి**

**సానిటేషన్ మలేరియా విభాగ అధికారులతో సమీక్షా సమావేశం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగరం లో అవలంబించే శానిటేషన్ విధానాలు ఇతర మున్సిపాలిటీ లకు ఆదర్శం గా నిలవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో సానిటేషన్ మలేరియా విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సానిటేషన్ కు సంబంధించి 100!! ప్రతి గృహం నుంచి చేత్త సేకరణ జరపడంతో పాటు తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడాలని, ప్రతి వార్డులో కంపోస్టు యూనిట్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వరంగల్ ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడానికి సమర్థవంతమైన శానిటేషన్ పద్ధతులను అవలంబించాలని, జిడబ్ల్యూ ఎంసీ అవలంబించే సానిటేషన్ విధానాలు ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలవాలని , బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం



నూతనంగా తీసుకొచ్చిన పద్ధతి కాదని గతంలో నుండే అమల్లో ఉందని, దానిని సమర్ధంగా నిర్వహించి పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా విధి నిర్వహణ చేసే విధంగా చూడాలని, వారికి అవసరమైన పనిముట్ల తో పాటు గ్లవ్ జులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. పబ్లిక్ టాయిలెట్ నిర్వహణకు సంబంధించిన అప్లికేషన్(ఆప్) పనిచేయడం లేదని, రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, అట్టి ఆప్ ను వెంటనే సరి చేసి ప్రజా మరుగుదొడ్లను పనిచేసెలా చూస్తూ ఆప్ ను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, పేమెంట్ చేసే, సర్టిఫికేషన్ చేసివి సక్రమం గా పని చేస్తున్నాయా లేదా అని పరిశీలించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన "నమస్తే" కార్యక్రమం ప్రొఫైల్ ను పూర్తి చేసి అందుకు కావలసిన నైపుణ్యాలపై అవగాహన కలిగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ప్లాస్టిక్, ఐఇసి కి సంబంధించి కార్పొరేషన్ సహాకారం తో ప్రజలలో అవగాహన కలుగజేయాలని, ప్లాస్టిక్ ఎన్ఫోర్స్ మెంట్ బృందాలను బలోపేతం చేసి కమర్షియల్ ప్రాంతాలలో రెండు చేత్త డబ్బాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రోత్సహించాలని, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లకు సంబంధించి సూచించిన డిమాండ్ ను కచ్చితంగా వసూలు చేయాలని, డీలీషన్ షాపులు ఏమైనా ఉంటే క్రాస్ వెరిఫికేషన్ చేసుకున్న తర్వాతే తొలగించాలని అన్నారు. సానిటరీ ఇన్స్పెక్టర్ వ్యవస్థను జవాన్ల అటెండెన్స్ ను స్ట్రీమ్ లైన్ చేయాల్సిన అవసరం ఉందని, జవాన్ లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించడం లేదనే సమాచారం ఉందని, అటెండెన్స్ తీసుకునే క్రమంలో పరిశీలించాలని, స్వచ్ఛ ఆటో లకు అటెండెన్స్ ఇచ్చే క్రమంలో 100!! ప్రతి గృహం నుండి చెత్త సేకరణ జరిపారో లేదో పరిశీలించాలని అన్నారు. మలేరియా విభాగానికి సంబంధించి స్థానిక డివిజన్ కార్పొరేటర్ ల సమన్వయంతో వారిని భాగస్వామ్యం చేస్తూ ఫాగింగ్ తో పాటు నీరు నిలిచి ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయించడం వంటి కార్యక్రమాలను చేపడుతూ స్థానిక ప్రజల ను ఇందులో భాగస్వాములను చేస్తూ నిర్వహించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా చూడాలని ఏ ప్రాంతాల్లో డ్రైన్లు బ్లాక్ అవుతాయో గుర్తించి అలాంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా రూపొందించిన అవగాహన స్టిక్కర్లను ఆయా గృహాలకు అతికించాలని ఈ సందర్భంగా కమిషనర్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు ఏం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్, నరేందర్ ఐటీ మేనేజర్ రమేష్ సానిటరీ ఇన్స్పెక్టర్లు హెల్త్ ఇన్స్పెక్టర్లు హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




## ఆడెపు మహేందర్ కు ఘన నివాళి

**దశదినకర్మకు హాజరైన పాత్రికేయులు**

*ప్రభాత వార్త, వరంగల్ బ్యూరో*



దివంగత సీనియర్ జర్నలిస్ట్, ది హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ దశదినకర్మ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆరేపల్లి సమీపంలోని వీకే గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, బంధుమిత్రులు, సహచర జర్నలిస్టులు హాజరై మహేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు పిన్న శివకుమార్, గడ్డం కేశవమూర్తి, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, పాత్రికేయులు గోకారపు శ్యాం, సిరిమల్లె సదానందం, సంపతి ప్రభాకర్, ఉసనగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ సతీమణి ఆడెపు లావణ్య, కుమారుడు సిద్ధార్థ్ లను పరామర్శించారు. మహేందర్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పిన్న శివకుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.

## గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రవీందర్ రాజు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు డిమాండ్ చేశారు. శనివారం హంటర్ రోడ్ లో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ,అన్ని రకాల గురుకుల పాఠశాలల సమయం ఉదయం 9 గంటలకు మార్చాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలల పని వేళలతో అటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, అన్ని యాజమాన్యంలోని గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించాలని, నైట్ డ్యూటీ ల నుంచి మహిళ ఉపాధ్యాయులను మినహాయించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఐదు విడతల కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్, మెరుగు ప్రసన్నా నంద్ తదితరులు పాల్గొన్నారు.

## కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్

**శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు సిబ్బంది**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయం లో పదవి బాధ్యతలు చేపట్టారు. బల్దియా కమిషనర్ గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మెన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణం లో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా కుడా అధికారులు సిబ్బంది వైస్ చైర్మెన్ కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీటితో నిండిన డ్రైనేజీ

**నీరు మురుగు గా మరి దుర్గంధం వెదజల్లుతుందని**

**ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానికులు**

*నడికూడ, జూలై 5,ప్రభాతవార్త:*



నడికూడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లో సైడ్ డ్రైనేజీ లో నీరు చేరి అధ్వానంగా మారిందని అ కాలనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి కి పలుమార్లు చెప్పినప్పటికీ స్పందించడం లేదంటూ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మురుగు కాలువలో నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుందని వారు తెలుపుతున్నారు. ఇప్పటికైనా గ్రామ అధికారి స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## పదవ రోజుకు చేరుకున్న భద్రకాళి శాకాంబరీ ఉత్సవాలు

**నీలా అవతారంగా శ్రీ భద్రకాళి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. జ్యోతిశ్శాస్త్రం ప్రకారం దశమీ తిథికి అధిదేవత యముడు. ఈ తిథికి దశమహావిద్యలలోని కాళి క్రమాన్ని అనుసరించి నీలా అమ్మవారు అధిదేవత ఈమె యముని యొక్క సంహార శక్తి ఈమెను ఆరాధించిన వారిని మృత్యువు బాధించదు. ఈమె భక్తులు దీర్ఘమైన ఆయుష్మను కలిగియుంటారు. అనగా ఈతి బాధలు ఈమె భక్తుల దరిచేరవు. ఇహపర సౌఖ్యాలను ఈ నీలా అమ్మవారు ప్రసాదిస్తుంది. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి ఈ రోజుకు అధిదేవత నిత్యా భక్తులకు శాశ్వతమైన ఆనందాన్ని ఈ మాత ప్రసాదిస్తుంది. కాబట్టి ఈ మాతను నిత్యా అని శాస్త్రాలు చెబుతున్నాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.



## అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని ఆందోళన



బచ్చన్నపేట, జూలై 5 (ప్రభాతవార్త) :
అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలని గంధమల్ల వారి కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. బచ్చన్నపేట గ్రామానికి చెందిన గంధమల్ల వారి అందరికి సంబంధించిన ఖాళీ స్థలాన్ని మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారి ఒక్కరే గ్రామపంచాయతీలో అనుమతి లేకుండా అక్రమంగా ఇల్లు కట్టుకోవడం జరిగిందని, అతనిపై చర్యలు తీసుకొని వెంటనే కట్టిన ఇల్లును తొలగించగలరని గందమల్ల వారి వంశానికి చెందిన వారందరూ కట్టిన ఇంటి ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో గందమల్ల కుటుంబ సభ్యులు నరేందర్, పూర్ణచందర్, భాస్కర్, కిష్టయ్య, జంపయ్య, బిక్షపతి, శ్రీను, మహేష్, చందు, నరేష్, మల్లేశం, నరసింహులు, ప్రవీణ్, పవన్, నాగరాజు, వినయ్, నరసింహులు, ఎల్లమ్మ, కనుకమ్మ, ఎల్లమ్మ, జగదాంబ, కమలమ్మ,మాదవి, నవనీత, గాలమ్మ, శోభ,బాలమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల అహ్వానం

రఘునాథపల్లి, జూలై 5 (ప్రభాతవార్త) :
మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ జి.హేమలత అన్నారు. విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత. వేతనం 9750 రూపాయలు. రఘునాథపల్లి మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థులు ఈనెల 7న సాయంత్రం నాలుగు గంటల లోపు పాఠశాలలో దరఖాస్తు సమర్పించాలని, మరిన్ని వివరాల కోసం జి.హేమలత 9666930586 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

– మోడల్ స్కూల్లో...:
ఆదర్శ పాఠశాల అనుబంధ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న హెడ్ కుక్ (1), అసిస్టెంట్ కుక్ పోస్టులు ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ గంధమాల హేమలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హెడ్ కుక్ కు విద్యార్హత పదవ తరగతి. వేతనం రూ.7800 ఉంటుందని, అసిస్టెంట్ కుక్ విద్యార్హత 7వ తరగతి. వేతనం 6500ఉంటుందన్నారు. పై పోస్టులకు రఘునాథపల్లి మండలానికి చెందిన అర్హతగల మహిళా అభ్యర్థులు ఈనెల 7న సాయంత్ర 4గంటల లోపు వెళ్లి మోడల్ స్కూల్ అనుబంధ గర్ల్స్ హాస్టల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9666930586 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం



బచ్చన్నపేట, జూలై 5 (ప్రభాతవార్త) :
మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గంపల (పట్నం) బాలవ్వ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంతక్రియలకు కోడూరు శివకుమార్‌గౌడ్ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న ప్రతీపేద కుటుంబాన్నీ ఆదుకుంటున్న శివకుమార్ గ్రామస్తులు అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం నాయకులు నడిమింటి అంజయ్య, బాలయ్య, యాపచెట్టు బాలస్వామి, వెంకటేశం, పెద్ద ఎల్లయ్య, బాలస్వామి, పాల్గొన్నారు.

## పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లి, జూలై 5 (ప్రభాతవార్త) :
ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ నాయకులు శనివారం పరామర్శించారు. పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు గూడ కిరణ్ కుమార్, మాజీ సర్పంచ్ గైని శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ శివరాత్రిరాజు, మాజీ ఎంపీటీసీ నాగరాజు, ముప్పిడి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జి జోగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన మండల నాయకులు

నర్మెట, జూలై 5 (ప్రభాతవార్త) :



నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎండి. మొహసిన్ ముజుతబను నర్మెట మండలంలోని బిజెపి, బీఆర్ఎస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో బిజెపి, బీఆర్ఎస్ మండలశాఖల అధ్యక్షులు చింతకింది సురేష్, ధరావత్ రాజునాయక్, మాజీ జడ్పిటిసి మాలోత్ శ్రీను, నాయకులు అనిల్ కుమార్, రంగు మురళి, జంగిటి నాగేశ్వర్, ఆంజనేయులు, మెతుకు సిద్దులు, పాతూరు నారాయణరెడ్డి, కల్లూరి రాజు, నక్కల రవి, కమలాకర్ రెడ్డి, ముక్కెర మహేందర్, జాల కిషన్, పందుగ మల్లేష్, రవి, రంజిత్, గుడికందుల నరహరి, నరేష్ ఉన్నారు.

## ఐకేపీలో ఇంకుడు గుంతల ఏర్పాటు

రఘునాథపల్లి, జూలై 5 (ప్రభాతవార్త) :



శనివారం రఘునాథపల్లి మండలంలోని నవభారతి మండల సమైక్య ఆవరణలో నాలుగు ఇంకుడు గుంతలను గుర్తించి పూర్తి చేశారు. ఆదేవిధంగా గ్రామైక్య సంఘాలలోని ప్రతీగ్రామ సంఘం ఆఫీస్‌వద్ద వివోఏలు, మహిళా సంఘాల 10సభ్యులు సామూహికంగా ఇంకుడు గుంతలను నిర్మించాలని తెలియజేశారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతీసభ్యురాలు తమ గృహఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించి నీటి నిల్వను చేయాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి ఏపియం కందరీ సారయ్య, సిసిలు సూత్రపు సంపత్, ఎల్లస్వామి, రేణావతి, భాగ్యలక్ష్మీ, సరోజన, ఉమా, జంపయ్య, ఎంఎస్ఏ శివారెడ్డి, అటెండర్ అపర్ణ పాల్గొన్నారు.

## ఉపాధిహామీతో రైతులకు స్థిర ఆస్తులు

నర్మెట, జూలై 5 (ప్రభాతవార్త):



ఉపాధి హామీ పథకంతో రైతులు సుస్థిర ఆస్తులను సంపాదించుకోవచ్చని ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరి, ఏపీఓ బీర్కూరి రమాదేవి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధిహామీ సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని వివిధ గ్రామాలలో 2025-26కు గాను 72ఎకరాలలో 36మంది రైతులు ఉద్యానవన తోటలు, మామిడి 20, జామ అయిదు, కొబ్బరి 28, జామాయిల్ 11ఎకరాలలో పంటలు సాగు చేశారని తెలిపారు. వందశాతం సబ్సిడీతో మొక్కలు నాటించడం డ్రిప్ పరికరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు శ్రీధర్, వంశీ, సుజాత, నరేష్, టీఏలు బాబు కృష్ణ, ఎఫ్ఏలు రమేష్, బిక్కు, ఎల్లయ్య, రఘు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాకు పరామర్శ

తరిగొప్పుల, జూలై 5 (ప్రభాతవార్త) :



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసే ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండకుమార్, వివిధ గ్రామాల ఇన్చార్జులు కుంభం రమేష్, పి.సంపత్, కిరణ్ కుమార్, తిరుపతి, మాజీ సర్పంచ్ మహిపాల్, సీనియర్ నాయకులు యాటెల్లి ఉప్పలయ్య, హరీష్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతీపౌరుని బాధ్యత

చిల్పూర్, జూలై 5 (ప్రభాతవార్త) :
రోడ్డు ప్రమాదాల నివారణకు, రోడ్డు భద్రతా చర్యలకు సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ వేల్పుల అశోక్, స్టాపర్స్ బారికేడ్లను విరాళంగా అందించారు. ఈసందర్భంగా స్థానిక ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణికులు గమ్యాన్ని సురక్షితంగా తమ గమ్యాలనూ చేరాలని పేర్కొన్నారు.

# జనగామ వార్త

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి



జనగామ టౌన్, జూలై 5 (ప్రభాతవార్త) :
ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ తహసీల్దార్, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారకళ్యాణం



చిల్పూర్, జూలై 5 (ప్రభాతవార్త) :
చిల్పూర్‌లో అత్యంత ప్రసిద్ది గాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం పురస్కరించుకుని శ్రీస్వామివారి వారకళ్యాణంను అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణంను కన్నులారా వీక్షించారు. అనంతరం కడిపికొండ వాస్తవ్యులు నర్రా సురేందర్- విజయలక్ష్మి, శ్రీనివాస్-సరిత, మల్లయ్య-కృష్ణవేణి దంపతులు కళ్యాణానికి హాజరైన వారికి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు బోర్డుచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు గోలి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేష్, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి



బచ్చన్నపేట, జూలై 5 (ప్రభాతవార్త) :
మండలంలోని రెవిన్యూ గ్రామాల పరిధిలో గల రైతుల భూభారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, మండల రెవిన్యూ పరిధిలో ఇంకుడు గుంతలను నిర్మించాలని, రెవెన్యూ అధికార సిబ్బందికి సూచించారు. శనివారం రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో మాట్లాడుతూ మండలపార్టీ గ్రామాల రైతుల దరఖాస్తులను పరిశీలన పూర్తిచేయాలని, దరఖాసుదారుల ఫిర్యాదు మేరకు నోటీసులు ఇవ్వాలని, మోకాపై ఉండి పట్టా కాని రైతుల భూముల విషయంలో అక్రమ పట్టాదారులు ఎవరు ఉన్నా నోటీసులు అందజేసి న్యాయ పరంగా పట్టాలు అందజేయాలని సూచించారు. ఇంకుడు గుంతల ప్రక్రియను అధికార సిబ్బంది వీఆర్ఏ సిబ్బందిచే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామానుజాచారి, డిటిశంకర్, ఎమ్ఆర్ఐ వంశీకృష్ణ, ఏఆర్ఐ మునివర్, జూనియర్ అసిస్టెంట్ యాకయ్య, ఏఎస్ఓ నాగరాజు, రెవిన్యూ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నర్సంపేట, జూలై 5, ప్రభాతవార్త

జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం బిఆర్‌టియు,సిఐటియు,ఏఐటియుసి,ఏఐఎఫ్టియు న్యూ, ఐఎఫ్టియుల ఆధ్వర్యంలో నర్సంపేటలోని వ్యవసాయ మార్కెట్ అధికారికి మరియు మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం, బిఆర్‌టియు రాష్ట్ర నాయకులు నల్ల భారతి, జిల్లా అధ్యక్షులు, గోనె యువరాజు, ఏఐఎఫ్‌టియుసి జిల్లా కార్యదర్శి జి. మునీశ్వర్, సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్



బహుళ జాతీ కంపెనీలకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబరు కోడ్లను తీసుకురావడానికి తీవ్రంగగా వ్యతిరేకిస్తూ ఈ నెల 9న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంస్థలను కారు చౌకగాగ ప్రైవేట్ కంపెనీలకు కట్టబెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిని ప్రాథమిక హక్కుగా గుర్తించి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి యూనియన్ డిజైనర్ అధ్యక్షులు బొల్లం ప్రసాద్, ఏఐఎఫ్టియూ(న్యూ) జిల్లా నాయకులు మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు గాండ్ల రాములు, ఎడ్ల నాగులు, అనిల్,రాజు తదితరులు పాల్గొన్నారు.




## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నర్సంపేట, జూలై 5, ప్రభాతవార్త



జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టీసీ నర్సంపేట డిపో సెక్రెటరీ ఓరుగంటి కొమ్మాలు అన్నారు. శనివారం నర్సంపేట డిపో ముందు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, మోటార్ వెహికల్ యాక్ట్ సవరణలె రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుక్ లెట్స్‌ను పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్(సిఐటియు) నర్సంపేట డిపో సెక్రెటరీ ఓరుగంటి కొమ్మాలు, కందికొండ మోహన్, భాస్కర్, సునీత బేగం, భాస్కర్, బాల్‌రాజ్, మొగిలి, కార్మికులు పాల్గొన్నారు.

## మర్రిపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, జులై 5, ప్రభాతవార్త

మండలంలోని మర్రిపల్లి గ్రామంలో దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. ఈ వర్షాకాలంలో వేడిపదార్థాలు తీసుకోవాలన్నారు. కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. అనంతరం వంద మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం రజిత, సరిత, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆయిల్‌ఫామ్ తోటలతో అధిక దిగబడులు

దుగ్గొండి, జులై 5, ప్రభాతవార్త



రైతులు ఆయిల్‌ఫామ్ తోటలో తోటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో శనివారం మాగంటి కిరణ్మయి భారతి, భూస్సారి బాబురావు ఆయిల్‌ఫామ్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తోటలలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలు నీటి యాజమాన్యం, ఎరువులయజమాన్యం, గెలయొక్క ఎదుగుదల, కోత సమయంలో తీసుకోవాల్సినటువంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆయిల్‌ఫామ్ తోటల సబ్సిడీ వివరాల గురించి వివరించారు. అనంతరం పోరెడ్డి కమలాకర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటారు. అనంతరం మల్చింగ్ తోటలకు యాబైశాతం సబ్సిడీ ఉందని రైతులకు వివరించారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారి జ్యోతి, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, విశ్‌కుమార్, రైతులు, బాలమోహన్, బాబురావు, సంపత్‌రావు, కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండోసారి ఎల్ట్రకానిక్ మీడియా అధ్యక్షుడిగా మేరుగు మోహన్

నర్సంపేట, జూలై 5, ప్రభాతవార్త



నర్సంపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా రెండోసారి మేరుగు మోహన్ ఎన్నికయ్యారు. శనివారం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా పదవికి ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గతేడాది అధ్యక్షులగా ఉన్న మేరుగు మోహన్ మరోమారు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ బాధ్యులు తెలిపారు. కొత్త కమిటీ సభ్యులుగా అధ్యక్షులుగా మేరుగు మోహన్, ఉపాధ్యక్షులుగా ఆకారపు స్వామి, ప్రధాన కార్యదర్శిగా సౌడారపు మధు, సహాయ కార్యదర్శిగా సంగినేని ప్రశాంత్, కోశాధికారిగా ఎర్రబెల్లి విద్యాసాగర్‌లు ఎన్నికయ్యారు.

# మండా వీరస్వామి గౌడ్ ఆదర్శం అభినందనీయం

-డాక్టర్ పరికిపండ్ల అశోక్

నర్సంపేట, జూలై 5, ప్రభాతవార్త

నర్సంపేట వాస్తవ్యులు ప్రముఖ కవి, రచయిత గాయకులు మండా వీరస్వామి గౌడ్ ఆదర్శం ఆచరణీయమని, వారు చనిపోయిన తర్వాత వారి నేత్రాలను మరియు పార్థివ దేహాన్ని స్థానిక మెడికల్ కళాశాలకు అప్పజెప్పడం కోసం తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘానికి అంగీకార పత్రాలు అందజేయడం నర్సంపేట ప్రజలకు ఆదర్శమని, సంస్థ రాష్ట్ర సహాధ్యక్షులు మరియు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం బండా వీరస్వామి గౌడ్ అంగీకార పత్రాన్ని ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ అర్షనపల్లి మోహన్‌రావు మరియు బెజ్జంకి ప్రభాకర్ల సమక్షంలో తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతలు సంఘం రాష్ట్ర




సహాధ్యక్షులు డాక్టర్ అశోక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన తర్వాత కూడా ఒకటిన్నర సంవత్సరాల పాటు రాబోయే రోజుల్లో, కాబోయే డాక్టర్లకు బోధించే అవకాశం ప్రతి వ్యకనఇత చనిపోయిన తర్వాత పార్థీవదేహ దానం అంటే బాడీ బోనేషన్ చేయడం ద్వారా కలుగుతుందనీ, చనిపోయిన తర్వాత మన దేహాన్ని అంటే డెడ్ బాడీనీ కాల్చడం ద్వారా బూడిద పాలు చేయడం కాకుండా, మట్టిలో పాతి పెట్టడం ద్వారా మట్టిపాలు చేయడం కంటే కాబోయే డాక్టర్లకు గురువుగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ హర్షణపల్లి మోహన్‌రావు, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ గుమ్మడవల్లి శ్రీనివాస్, సామాజికవేత్త బెజ్జంకి ప్రభాకర్‌లతో పాటు ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సహజ, చిన్నస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి

దుగ్గొండి, జులై 5, ప్రభాతవార్త

చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని మర్రిపల్లి గ్రామంలో శనివారం వ్యాక్సిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 16 సంవత్సరాలు ఉన్న పిల్లలకు వ్యాక్సిన్ వేయిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. వాక్సినేషన్ ద్వారా ప్రాణాంతకమైన వ్యాదుల నుండి పిల్లలను సంరక్షించుకోవచ్చని ప్రతి ఇంటికి వెళ్లి చిన్నపిల్లలకు తప్పిపోకుండా టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి స్పందన, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువతకు సహకార రంగాల్లో శిక్షణ, ఉపాధి అవకాశాలు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ జూలై 05 ప్రభాత వార్త :*

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 వేడుకల్లో భాగంగా శనివారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన "ఏ పేడ్ మాకే నామ్ పే"వనమహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం జరుపుకుంటారని సహకార స్ఫూర్తిని సహకార ఉద్యమం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సహకార సంస్థలపై అవగాహన పెంచడం వాటి విజయాలు, అంతర్జాతీయ సంఘీభావం,ఆర్థిక సామర్థం, సమానత్వం ,ప్రపంచ శాంతి యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడం దీని లక్ష ్యం అన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రకటన ప్రకారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 కింద ఈ వేడుకలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.



సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సామాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. 2012లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర మొత్తం ఈ వేడుకలు నిర్వహించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సహకార శాఖ అధికారులు,నాబార్డ్,రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధులు పాల సమాజం అంతర్జాతీయ సహకార వేడుకల్లో పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా సహకార బ్యాంకులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రుణ కల్పన,ఎరువుల సరఫరా, మార్కెటింగ్ వంటి సేవలు రైతులకు అందజేస్తున్నాయని డైరీ హౌసింగ్ వినియోగదారుల వంటి అనేక రంగాల్లో ఈ సహకార సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని అన్నారు. తెలంగాణలో మహిళా సహకార సంఘాలు స్వయం సహాయక సమూహాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని రైతుబంధు భీమ వంటి పథకాలు సహకార సంస్థల సహకారంతో సమార్థవంతంగా అమలవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మాలోతు వాల్య నాయక్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ విజ్జిన్ రావు, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయాల నరసయ్య, నాయకులు మైస బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, బండారి దేవేందర్, షబ్బీర్, పెండెల ఉపేందర్, కోయిల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి

*భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త*



కార్మికులకు నష్టాన్ని కలిగించే నాలుగు నల్ల చట్టాలను కేంద్రం వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఏఐటీయూసీ మధుగాని విజయేందర్, ఐఎన్టీయూసీ జోగుబుచ్చయ్య, సి ఐ టియు కంపేటి రాజయ్య, టీబీజీకేఎస్ బడితల సమ్మయ్య లు డిమాండ్ చేశారు. కేటీకే ఓసి3 యూజీ గని లో పిట్ సెక్రటరీ ఎల్ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్లో జాతీయ సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు విభజించి కార్మిక హక్కులను కాల రాసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ చట్టాలు సవరణ చేసి 4 నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేయబోతుందని వాపోయారు. ఈ నాలుగు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో పనిచేసే కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సంఘాల నాయకులు నూకల చంద్రమోళి, కార్మికులు పాల్గొన్నారు.

## సందడిగా గోరింటాకు వేడుకలు

*భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త*



ఆషాడ మాసం పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా మరియు లేడీస్ క్లబ్ ఆధ్యక్షురాలు శ్రీమతి ఏనుగు సునీత రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా మహిళలు అందరికీ పండుగ వాతావరణం లో గోరింటాకు పోటీలను నిర్వహిచడం జరిగింది . ఈ గోరింటాకు పోటీలలో విజేతలు అయిన వారికి బహుమతులను సేవ ఆధ్యక్షురాలు చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గోరింటాకు చర్మ వ్యాధుల నుంచి రక్షి స్తుందని, ఒంట్లోని వేడిని తగ్గిస్తుందని, గోరింటాకు అనేది సాంప్రదాయకంగా, సౌందర్య సాధనంగా, అలాగే ఆరోగ్యపరంగా అనేక ఉపయోగాలు కలిగి ఉందని గోరింటాకు జుట్టుకు బలాన్ని ఇవ్వడానికి, మరియు చుండ్రును తగ్గించడానికి ఉపయోగపడు తుందని, ఆషాడ మాసం లో గోరింటాకు అలంకరణ తెలుగు వారి సంప్రదాయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ మెంబర్స్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయండి

*భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్ పలిమల మండల కేంద్రంలో సిపిఐ నాయకులతో కలిసి వాల్ పోస్టర్లను(గోడ పత్రికలు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13 14వ తేదీన రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా పలిమల మండలం అభివృద్ధి ఆమడ దూరం లో ఉంది అన్నారు. పలిమల మండల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు. పలిమల మండలంలోని పోడు చేసుకున్న రైతులకు పట్టాలి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజ్ సతీష్, మండల నాయకులు మట్టి సర్వేష్, మట్టి కృష్ణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్ అమీలే శ్రీనాథ్, శ్రీకాంత్, అంజి బాబు, మారవేణి వెంకట్, పోడెం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**చిట్యాల, టేకుమట్ల మండలాల**

**బాధితులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ**

*చిట్యాల, జూలై 5 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పునరుద్ఘాటించారు. ఈ మే రకు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన శనివారం చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన 39 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా పాలన లో ప్రతి అర్హుడైన లబ్ధిదారులకి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ సహాయనిధి నీ అందించి, పార్టీ ఔదార్యాన్ని చాటుకుంటుందని చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లను కైవసం చేసుకుని సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం డిసిసిబి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి వ్యక్తి విరివిగా మొక్కలు నాటి సంరక్షి ంచాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా మండల నాయకులు కాజర్ల అశోక్, ముకిరాల మధు వంశీకృష్ణ, చిలుకల రాజ కొమురయ్య, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య, నాయకులు కత్తి సంపత్, తోట గట్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పువ్వాటి వెంకటేశ్వర్లు, చిలుముల రాజమోళి గంగాధరి రవీందర్, మాజీ ఎంపీటీసీ లు దెబ్బేట అనిల్ , సర్వ ఉమా , గడ్డం కొమురయ్య,పర్లపల్లి కుమార్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఉన్నతాధికారులను కలిసిన ఐ ఎన్ టి యు సి బృందం

*భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త*



హైదరాబాద్ లోని సింగరేణి భవన్ యందు ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సి అండ్ ఎండి మరియు డైరెక్టర్ పా లను కలిసిన ఐ ఎన్ టి యు సి ముఖ్య నేతల బృందం పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా అనేక పెండింగ్ సమస్యలు మరియు హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు ముఖ్యంగా, కార్మికుల సొంత ఇంటి కల, కార్మికుల పెరిక్స్ మీద ఐటీ మాఫీ, డిస్మిస్ కార్మికుల సమస్యలు, మారుపేర్ల మార్పు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, సిపిఆర్ఎంఎస్ కార్డ్ 8 లక్షల నుండి 10 లక్షల కి పెంపు వంటి అంశాలు పై చర్చించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దాస్ ,రిజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, సీనియర్ నాయకులు శంకర్రావు, పానుగంటి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగిలేటిని కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

*భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దాస్ ,రిజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, సీనియర్ నాయకులు శంకర్రావు, పానుగంటి వెంకట స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మహబూబాబాద్ టౌన్,జూలై5,(ప్రభాతవార్త): వర్షాకాల సీజన్ సమీపించినందున ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెంగ్యూ పాజిటివ్ వచ్చిన వెంటనే అక్కడ ఫాగింగ్ చేయించాలని కోరారు. పట్టణంలోని కాలువలు శుభ్రపరిచి చెత్తను వెంటనే తీసివేయాలని, అలాగే మురిగి గుంటలు, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నిల్వ ఉన్న చోట ఆయిల్‌బాల్స్ వేయించాలన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది కేసులు తక్కువగా వచ్చేలా చేయాలని, మెడికల్,



మున్సిపల్ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేషన్‌తో పట్టణాన్ని సుందరీకరిస్తూ ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దడంలో ముందుండాలని కోరారు. జిల్లాలో ఇప్పటికి 18కేసులు మాత్రమే నమోదు అయ్యాయని అన్ని కేసులకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఇకముందు కేసులు తక్కువ అయ్యేలా చూద్దామన్నారు. అనంతరం జర్నలిస్టు కాలనీలో వచ్చిన డెంగ్యూ పాజిటివ్ కేసును సందర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, డాక్టర్ నర్మద, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, హెచ్ఈఓ శ్రీనివాస్, కుమార్, రాజేందర్, దిన దయావతి, ఆశాలు కళావతి, విజయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## రుద్రసేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

బయ్యారం,జూలై5,(ప్రభాతవార్త):



బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనాపురం గ్రామానికి చెందిన రుద్రసేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చిట్యోజు స్రవంతి మృతిచెందారు. వారి కుటుంబానికి రుద్రసేవాసమితి ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు అపరాల పంటలు సాగుచేయాలి

మహబూబాబాద్ టౌన్,జూలై5,(ప్రభాతవార్త):



రైతులు వ్యవసాయ పంటలతో పాటు అపరాల పంటలు కూడా సాగుచేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం మండలంలోని సోమ్లతండాలో రైతులకు జాతీయ ఆహార భద్రత పథకం 2025-26కింద కంది, మినుముల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న, జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, తహశీల్దారు రాజేశ్వర్‌రావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, జంగిలిగొండ క్లస్టర్ షహనాబేగం, మల్యాల ఏఈవో బాలాజి తదితరులు పాల్గొన్నారు.

## సారాయి అమ్మకం దారునికి జ్యూడిషియల్ రిమాండ్

మహబూబాబాద్ టౌన్,జూలై5,(ప్రభాతవార్త):



జిల్లాలో సారాయి అమ్మకం దారునికి అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపర్చగా అతనికి జ్యూడిషియల్ రిమాండ్ విధించినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజివి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ స్టేషన్ పరిధిలోని సీరోలు మండలం గుజిలితండాకు చెందిన జాటోతు రవి ఇంటి వద్ద సారాయి తయారుచేసి మహబూబాబాద్‌కు ద్విచక్ర వాహనంతో రవాణా చేస్తుండగా కురవి పెద్దచెరువు సమీపంలో అతన్ని పట్టుకొని అతని వద్ద నుండి 6లీటర్ల సారాయి, సారాయి రవాణాకు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనం సీజ్‌చేసి అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. నిందితున్ని అధనపు జడ్జి ముందు ప్రవేశపెట్టగా 14రోజుల రిమాండ్ విధించగా అతన్ని జైలుకు తరలించారు. ఈ దాడుల్లో మహబూబాబాద్ ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెడ్‌కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ షాలేంరాజ్‌లు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన

**-మండల వ్యవసాయ అధికారి రాంజి**

బయ్యారం,జూలై5,(ప్రభాతవార్త):



రైతులు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి లాభాలు పొందాలని, అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనల మేరకు తమ పంటలు సాగుచేసుకోవాలని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ తెలిపారు. శనివారం మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన రామచంద్రాపురం, సాంబాతండా, మిర్యాలపెంటలోని సన ట్రేడర్స్, వాసవి ఫర్టిలైజర్స్, ఫెర్టిసీడ్స్, సత్య ఎంటర్‌ప్రైజెస్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎరువులు, విత్తనాల షాపుల్లో పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. రైతులకు ఎక్కువ సాగుభూమి ఉన్న వారికి ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన పెంచాలని విచ్చలవిడిగా పురుగుల మందులు, ఎరువులు వాడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

## అంతర పంటలతో అధిక లాభాలు

మహబూబాబాద్ టౌన్,జూలై5,(ప్రభాతవార్త):



వ్యవసాయ పంటసాగులో అంతర పంటలు సాగుచేసుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని మల్యాల గ్రామంలో పత్తి, కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు అంతర పంట కృషి, కలుపు నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, ఏఈవో బాలాజి, రైతులు రవి, పద్మ, బాలకిషన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన, ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

మహబూబాబాద్ టౌన్,జూలై5,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ పట్టణంలో విత్తన, ఎరువుల దుకాణాలను జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి ఏ. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డిలు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కిసాన్‌అగ్రిమాల్, ఎస్వీ అగ్రిమాల్, రాజరాజేశ్వరి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసీడ్స్ దుకాణాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లకు ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా రైతు ఆధార్‌కార్డు మీదమాత్రమే విక్రయించాలని, రైతులకు ఎమ్మార్పీ ధరకు మించి అమ్ముకూడదన్నారు. వ్యవసాయ శాఖ జారీ చేసిన లైసెన్స్ కలిగిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు.

## బయ్యారంలో మహాలక్ష్మి సూపర్‌మార్కెట్ ప్రారంభం

బయ్యారం,జూలై5,(ప్రభాతవార్త):



బయ్యారం మండలంలోని గాంధీసెంటర్‌లోని శ్రీమహాలక్ష్మి సూపర్‌మార్కెట్‌ను శనివారం సిపిఐ ఎం.ఎల్ పార్టీ మాజీ జెడ్పిటిసి గౌని ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌మార్కెట్‌లో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలన్నారు. సూపర్‌మార్కెట్ ప్రొప్రైటర్ పర్నె సందీప్‌రెడ్డి మాట్లాడుతూ కస్టమర్లకునాణ్యమైన సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల చంద్రారెడ్డి, దేవిరెడ్డి, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, శైలజ, సంకపల్లి నర్సిరెడ్డి, నంబూరి మధు, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, వేం యాకుబ్‌రెడ్డి, నరేందర్, అనిల్, బ్రహ్మాచారి, యాకయ్య పాల్గొన్నారు.

## ఐఐఐటికి ఎంపికైన ఇందిర

గార్ల,జూలై5,(ప్రభాతవార్త):



ఇటీవల విడుదలైన బాసర ఐఐఐటి ఫలితాల్లో మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన భూక్య ఇందిరా సీటు సాధించింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి పదొవ తరగతిలో 546మార్కులు సాధించింది. దీంతో ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు భూక్య ఇందిర ఐఐఐటిలో సీటు సాధించడం పట్ల అభినందనలు తెలిపారు.

## బాసర ఐఐటికి చిన్నగూడూరు నుండి ఏడుగురు ఎంపిక

చిన్నగూడూరు,జూలై5,(ప్రభాతవార్త): చిన్నగూడూరు మండలం నుండి ఏడుగురు విద్యార్థులు బాసర ఐఐటికి ఎంపికైయ్యారు. చిన్నగూడూరు ప్రభుత్వ పాఠశాల నుండి తోట్ల లక్ష్మణ్, మండలంలోని జయ్యారం పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు జాటోతు శైలజ, పచ్చిపాల సంధ్య, దుండిగాల కావేరి, షేక్ మహిముదా, అక్కినపల్లి నిహారిక, చెవుల ఉదయ్‌లు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## డిపో అభివృద్ధికి సహకరించాలి

### డిపో మేనేజర్ పద్మావతి

తొర్రూరు జూలై 5 ప్రభాతవార్త

తొర్రూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ప్రతి డ్రైవర్ వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించి అత్యధిక కెఎంపియల్ తీసుకొచ్చి డిపో అభివృద్ధికి సహకరించాలని తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి కోరారు. శనివారం డిపోలోఅత్యధిక కెఎంపిఎల్ తెచ్చిన డ్రైవర్లకు ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్ డి.రాంచంద్ అత్యధిక కెఎంపిఎల్ తెచ్చి మొదటి స్థానం,డ్రైవర్ వి. నర్సయ్య రెండవ స్థానంలో నిలిచారని తెలిపారు.డిపో అభివృద్ధికి ప్రతి డ్రైవర్ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్టిఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్,ఎంసి గోపాల్ రెడ్డి,డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కి ఎంపిక

నర్సింహులు పేట, జూలై 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జడ్పీస్ పాఠశాలకు చెందిన విద్యార్థికి ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం ఓ ప్రకటనలో తెలిపారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూజడ్.పి.హెచ్.ఎస్ నరసింహుల పేట పాఠశాల విద్యార్థి దూర్ ఆనంద్ ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారమే డిఎస్ఎఫ్ఐ లక్ష్యం

నరసింహులపేట,ప్రభాతవార్త

విద్యారంగ సమస్యల పరిష్కారమే డిఎస్ఎఫ్ లక్ష్యం అని డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాయికుమార్ బుర్ర వీరభద్రం శాంతి కుమార్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఎర్ర దిలీప్ అధ్యక్షత నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో విద్య వ్యాపారంగా కొనసాగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను కాపడకుండా బడా కార్పొరేట్ పాఠశాలను కొమ్ముకాస్తున్నాయని కార్పొరేట్ పాఠశాలను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించి విద్యార్థి సెమినార్కు డిఎస్ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేకరు హాజరు కావడం జరుగుతుందని ఇట్టి సెమినార్కు అధిక సంఖ్యలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# తొర్రూరు వార్త

## డిగ్రీ కళాశాల కు సీసీ రోడ్లు వేయండి

తొర్రూరు జూలై 5 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సిసి రోడ్లు మంజూరు చేయాలని బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు, సంతోష్ లు అన్నారు శనివారం తొర్రూరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ వక్కాల శ్యామ్ సుందర్ ని వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా 5 వ వార్డు లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు సీసీ రోడ్లు వేయాలనీ విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడంలేదని వర్షాకాలం లో రోడ్డు బృందంగా మారడంతో విద్యార్థులు కళాశాలకు వెళ్లడం కష్టంగా మారుతుందని అన్నారు వెంటనే ప్రభుత్వ కళాశాలకు సిసి రోడ్డు వేయాలని కమిషనర్ కోరినట్లు వారు తెలిపారు, .అదేవిధంగా కళాశాలలో పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేయడంతో గ్రౌండ్ లో పిచ్చి మొక్కలు పెరగడంతో పాములు సంచరించే ప్రమాదం ఉందని. అన్నారు కావున కాలేజీ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు



# ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

కొత్తగూడెం టౌన్, జూలై 5 - ప్రభాతవార్త:

అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పీఏసీఎస్ కొత్తగూడెం ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన జిల్లా సహకార శాఖ అధికారి ఏ శ్రీనివాసరావు గారు మరియు సొసైటీ చైర్మన్ శ్రీ మండే వీర హనుమంతరావు గారు పాల్గొని మునగ మరియు గానుగ మొదలగు మొక్కలను నాటడం జరిగినది. మానిటరింగ్ అధికారి శ్రీదేవి, ఉషా, సొసైటీ సెక్రటరీ పండ్ల సారయ్య సంఘ సిబ్బంది, తినిపి మమత, రైతులు పాల్గొన్నారు.

# సీత్లాపండుగను ఒకేరోజు జరుపుకోవాలి

### -సేవాలాల్ సేన రాష్ట్ర

### వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్న

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

సీత్లాపండుగను పెద్దపుశల కార్తె మొదటి మంగళవారం జూలై 8న జాతి మొత్తం ఒకే రోజున జరుపుకోని జాతి మొత్తం ఐక్యత చాటాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్ననాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ గిరిజనుల కట్టుబొట్టు వేషధారణ, ఆచార వ్యవహారాలు, సాంస్కృతి సాంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయన్నారు. ప్రకృతిని పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత. పండుగ సందర్భాల్లో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తుంది. ప్రతి ఏడాది పెద్దపుసల కార్తె మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభ ఉట్టిపడేలా సీత్లపండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈ పండుగను రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి జరుపుకోవాలని గత పది సంవత్సరాలుగా సేవాలాల్సేన గిరిజన జాతి పెద్దలు, విద్యావంతులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గిరిజనులు తాము జరుపుకునే పండుగల్లో మొదటి పండుగ సీత్లాపండుగ మొదటిది కావడం విశేషం.

**పండుగ కథాంశం:** పూర్వం గిరిజనులు ఎక్కువ సంఖ్యలో పశుసంపదను కలిగి ఉండి వ్యవసాయమే జీవనాధారంగా జీవించేవారు. వారు పశువులను ఊరికి దూరంగా పచ్చని ప్రాంతాలకు మేకలను, గొర్రెలను తీసుకెళ్లి ఆయా ప్రాంతాల్లో గూడెలను ఏర్పాటు



చేసుకొని జీవనం సాగించేవారు. వాతావరణంలో వచ్చిన భారీ మార్పుల వల్ల పచ్చగా ఉండాల్సిన ప్రాంతాలు ఒక్కసారిగా మార్పు సంతరించుకోవడంతో పశు సంపదకు వివిధ రోగాలు వచ్చేవి. ఇలా రోగాల బారిన పడి పశుసంపద రోజురోజుకి తగ్గిపోవడంతో తండావాసులు తల్లడిల్లిపోతున్న నేపథ్యంలో ఒకరోజు రాత్రి తండాపెద్దకు ఏడుగురు దేవతలు కలలోకి వచ్చారు. ఆ ఏడుగురి దేవతలలో చిన్నదైన సీత్లభవాని ప్రత్యేకంగా కలలోకి వచ్చి తనను ప్రత్యేకించి పూజించి జంతుబలి చేస్తే రోగాల బారిన పడి చనిపోతున్న పశుసంపదను కాపాడుతానని అదృశ్యమైంది. మరునాడు తండా పెద్ద తండాలోని ప్రజలందరిని ఒక్క దగ్గర కూర్చోబెట్టి తన కలలో వచ్చి సీత్లభవాని వచ్చి చెప్పిన వృత్తాంతాన్ని ప్రజలకు వివరించారు.

**సప్త మాతృకల ఆరాధనే సీత్లపండుగ:** వివిధ రోగాల బారినపడి చనిపోతున్న పశుసంపదను కాపాడాలని కోరుతూ గిరిజనులు సప్త మాతృకలు అయిన మేరామా, తోల్జా, మాంత్రాల్, కంకాళి, హింగ్లా, ద్వాల్లాగర్, సీత్లభవానిలను పూజించుటయే సీత్లపండుగ.

**సీత్లపండుగ విధానం:**

పెద్దపూసల కార్తెలో మొదటి మంగళవారం జరుపుకునే ఈ పండుగ గిరిజనుల ఇండ్లలో కాకుండా తండాకు సమీపంలో ఒక ప్రత్యేకత మందిరాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ మందిరంలో ఏడుగురు దేవతామూర్తుల విగ్రహాలను ఎత్తుల వారిగా ఒక వరుసక్రమంలో పేరుస్తారాఉ. దేవతా విగ్రహాలకు ఎదురుగా లుంకడియా విగ్రహాన్ని ఏడుగురు దేవతల వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తారు.

**కన్నె పిల్లలచే దేవతలకు నైవేద్యం:** సీత్లభవాని విగ్రహాలకు జాజి రంగు పూజి మామిడి తోరణాలను దేవతా మూర్తుల చుట్టూ అందంగా అలంకరిస్తారు. పండుగకు ఒకరోజు ముందు జొన్నలు, పప్పుధన్యాలు నానబెట్టి మరుసటి రోజు వండుతారు. దీనిని ఘుగ్రీ అని వాసిడో అని అంటారు. వండిన పదార్థాన్ని ముందుగా పెళ్లికాని యువతుల చేత దేవతలకు నైవేద్యంగా చెల్లిస్తారు. అనంతరం గిరిజన యువతి యువకులు, వారి తల్లిదండ్రులు పెద్దఎత్తున మేళతాళాలతో గిరిజన వేషాధారణలతో దేవాలయానికి గొర్రెపోతులను దేవతలకు బలివ్వడం కోసం తీసుకొస్తారు. సీత్లమాతలకు గిరిజనులు వారివారి ఇంటి వంట వండుకొని తీసుకొచ్చిన లాప్సిని పూజలు ఉంచి గొర్రెపోతులపై నీరు పోసి జడిపి ఇప్పిస్తారు. అనంతరం గొర్రెపోతులను భవానీమాతల ముందు బలిస్తారు. బలి అనంతరం గొర్రెపోతుల పొట్టల్లోని పేగులను బయటకు తీసి ఏడుగురు భవానీల ప్రతిమల నుంచి లుంకడియా ప్రతిమ వరకు నేలపై పరుస్తారు. అనంతరం యువతులు చెంబులో తెచ్చిన నీటితో ఏడుగురు ప్రతిమలతో పాటు లుంకడియా ప్రతిమను కూడా జలాభిషేకం చేస్తారు. అనంతరం గొర్రెపోతుల పొట్ట పేగులను ప్రతిమల ముందు పేరుస్తారు. ఆ పేగుల పై నుండి పశువులు, గొర్రెలు, మేకలను దాటిస్తారు. ఇలా దాటించడం వలన ఈ పండుగకు దాటుడు పండుగ అని పేరు వచ్చింది. ఇలా చేయడం వల్ల పశుసంపదకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ ఏడుగురు దేవతలు కాపాడుతారని గిరిజనుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు నందు, భూక్య శ్రీనునాయక్, బాదావత్ బిక్షంనాయక్, రాంబాబునాయక్, బోడ రమేష్నాయక్, నరేష్నాయక్, రాజునాయక్, దేవోజీనాయక్, హుస్సేన్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 6నుండి 13వరకు సంతాప సభలను నిర్వహించండి

కొత్తగూడ ఆగస్టు 05 ప్రభాత వార్త

నేటి నుండి యాదగిరి యుగంధర్ విప్లవ జోహార్ తెలుపుతూ ఈనెల 13 వరకు సంతాప సభలను నిర్వహించాలని ఇడంపాక శ్రీశైలం అన్నారు. శనివారం స్థానిక సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఉద్యమ కారుడు కృష్ణ స్మారక భవనంలో అమరుడు యుగంధర్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ నాయకులు, అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు అమరుడు యాదగిరి యుగంధర్ తన చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు పార్టీలకు ఆకర్షితుడై పిడిత తాడిత ప్రజల విముక్తి కోసం అనేక ప్రజా ఉద్యమంలో పాల్గొని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో క్రియాశీలకమైన పాత్రను పోషించి తీవ్రమైన నిర్బంధాన్ని జైలు జీవితాన్ని అనుభవించి తాను చివరి శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కొనసాగుతున్న గోదావరి ప్రతిఘటన పోరాటంలో పనిచేస్తూ ఈనెల మూడున గురువారం రోజున బ్రెయిన్ స్ట్రోక్ తో అమరత్వం చెందడన్నారు. యుగంధర్ అమరత్వం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మరియు అఖిల భారత రైతు కూలీ సంఘం కొత్తగూడ



ప్రాంత ఉద్యమానికి తీరని లోటు యుగంధర్ అమరత్వం పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూర్ డివిజన్ కమిటీ వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పిస్తుంది. యుగంధర్ సంతాప సూచికంగా నేటి నుండి 13 వరకు వారం రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పసునూరి రాజమల్లు, బూర్కా బుచ్చి రాములు, తాళ్ల పెళ్లి ప్రభాకర్, జక్కుల సమ్మయ్య, ఐ లబోయిన నరేష్, తోలెం నిర్మల, మంగన్న తదితరులు పాల్గొన్నారు.

## పాడైన ఎన్‌హెచ్‌ను బాగు చేసిన పోలీసులు



గూడూరు, జూలై 5, ప్రభాతవార్త

పూర్తిగా గోతుల మయమై ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకుండా వదిలేసిన ఎన్‌హెచ్ రోడ్డును చివరకు పోలీసులు రంగంలోకి దిగి బాగు చేయించిన సంఘటన శనివారం జరిగింది. మండలంలోని బొద్దుగొండ గ్రామంలోని సబ్‌స్టేషన్ సమీపంలో ఎన్‌హెచ్ రోడ్డు కొంతమేర నిర్మాణ సమయంలో నిర్మాణం చేపట్టకుండా వదిలేసారు. ఎన్‌హెచ్‌పై వేగంగా వెళ్లే వాహనాలకు అంతరాయం ఏర్పడే విధంగా తయారైన ఈ రోడ్డు వద్ద తరచు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. రెండేళ్ల క్రితం తాత్కాలికంగా ఇక్కడ రోడ్డుకు కొంత మెరుగులు దిద్దినప్పటికీ ప్రస్తుతం మళ్లీ పాత పరిస్థితికే దారి తీసింది. కంకర తేలి, గోతులు పడి వాహనాలు ఉయ్యాలలూగుతూ వెళ్లే విధంగా ప్రమాదకరంగా తయారు కాగా ఈ మార్గంలో వెళ్లే ప్రతి వాహనదారుడు ఇబ్బంది పడుతున్నాడు. కొన్ని సందర్భాల్లో కార్లు, లోడ్ లారీలు, ద్విచక్రవాహనాలు కూడా అదుపు తప్పి బోల్తా కొట్టి పెను ప్రమాదాల బారి నుండి బయటపడిన పలు సంఘటనలు కూడా ఈ యేడాది కాలంలో చోటు చేసుకున్నాయి. ప్రమాద సంఘటనలు జరిగినప్పుడల్లా బొద్దుగొండ వాసులు ఎన్‌హెచ్ అధికారులపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ దుస్థితిపై 'వార్త' దినపత్రికలో పలు కథనాలు రాగా జూన్ 9న కూడా 'ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేది-యేళ్ల తరబడిగా బాగుపడని రోడ్డు' అనే శీర్షికన కూడా కథనం ప్రచురితమైంది. దీనిపై ఎన్‌హెచ్ అధికారుల స్పందన మాట ఎలా ఉన్నా గూడూరు పోలీసులు మాత్రం రోడ్డును బాగు చేసేందుకు నడుం బిగించారు. ఈమేరకు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి శనివారం బొద్దుగొండ వద్ద ప్రమాదకరంగా మారిన రోడ్డుపై ఉన్న గుంతల్లో క్రషర్ చూరా, డస్ట్ పోయించి చదును చేయించారు. దీని వల్ల ఈ మార్గంలో తిరిగే వాహనదారులకు ఈ రోడ్డు వద్ద కొంత ఉపశమనం కలిగిందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శిథిలమై ఉన్న రోడ్డుపై ప్రమాదాలను నివారించే లక్ష్యంతో రెండు వైపులా తాము బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నా వాటిని ఉండచడం లేదన్నారు. ఎన్‌హెచ్ అధికారులు ఇక్కడ కనీసం హెచ్చరికల బోర్డులన్నా ఏర్పాటు చేయిస్తే బాగుండునని అన్నారు.

## ఓకే పాఠశాల నుండి ట్రిపుల్ ఐటికి ఆరుగురు



గూడూరు, జూలై 5, ప్రభాతవార్త

బాసర ట్రిపుల్ ఐటి కోర్సుకు ఒకే పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికై తమ ప్రతిభను చాటుకున్నారు. దీంతో ఆనంద పరవశులైన ఆ పాఠశాల ఉపాధ్యాయులు ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థులను పిలిపించుకొని పాఠశాల విద్యార్థుల మధ్య సంబురాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించారు. ఇది మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలలో శనివారం రోజు జరిగింది. ఈ విద్యా సంవత్సరానికి గాను బాసర ఆర్జీయుకెటి విశ్వవిదా ్యలయంలో (ట్రిపుల్‌ఐటి) ప్రవేశాల కొరకు గూడూరు మండలం నుండి 8 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో ఆరుగురు విద్యార్థులు పొనుగోడు 'పిఎంశ్రీ' పాఠశాలకు చెందిన వారు కావడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ పాఠశాల నుండి ఎస్ శివాని, జి పావని, బి సావిత్రి, ఎస్‌కె మదిహా, వై వసంత్‌సాయి, ఎస్ శ్రావ్యలు ట్రిపుల్‌ఐటికి ఎంపిక కాగా అయోధ్యాపురం హైస్కూల్ నుండి డి అనిల్, తీగలవేణి హైస్కూల్ నుండి ఎస్ఎస్‌సి మండల టాపర్ బి పరమేశ్వరిలు కూడా ఎంపికైనట్లు ఎమ్మీఓ రవికుమార్ తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

## సైనికులకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

గూడూరు, జూలై 5, ప్రభాతవార్త




ఇటీవల ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని సెలవుపై ఇళ్లకు చేరుతున్న భారత సైనికులను వారి వారి ప్రాంతాల్లో పలువురు ఘనంగా సన్మానించి తమ దేశభక్తిని చాటుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గూడూరుకు చెందిన గొడిశాల నవీన్ అనే సైనికుడు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొని ఇటీవల ఇంటికి తిరిగిరాగా విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ఆధ్వర్యంలో సైనికుడు నవీన్ ఇంటికి వెళ్లి అతనితో పాటు అతని భార్య, తల్లిదండ్రులను కూడా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సైనిక్‌కి, సైనిక్ మాతాకీ, పితాకీ, సైనిక్ సతీకీ జై....అంటూ నినదించారు. హర్ సైనిక్-హర్ ఘర్ తిరంగా పేరుతో సైనికుల సన్మాన కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బావిలో పడి వృద్ధుడు మృతి

గూడూరు, జూలై 5, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం శివారు రాంపూర్ గ్రామానికి చెందిన జోగ కట్టయ్య (65) అనే వృద్ధుడు శనివారం ప్రమాద వశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. తాను సాకుతున్న బాతులు తమ ఇంటి సమీపంలోని ఓ బావిలో పడిపోగా వాటిని బయటకు తీసే ప్రయత్నంలో కట్టయ్య బావిలో పడిపోయాడని, అతనికి ఈత రాకపోవడంతో బావి నీటిలో మునిగి మృతి చెందాడని తెలిపారు




## వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ

కొత్తగూడ ఆగస్టు 5 ప్రభాతవార్త



మండలంలోని వేలిబెల్లి గ్రామపంచాయితీ పరిధి లోని పోలారం గ్రామం లో వనవాసి కళ్యాణ పరిషత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏకో ఉపాధ్యాయులు జిల్లా అధ్యక్షులు వజ్జ వీరభద్ర స్వామి, అధ్యక్షులు వాసం రమేష్, మండల కోఆర్డినేటర్ గొట్టం రమేష్ ఆధ్వర్యంలో 50 మంది రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర, పటేల్ వద్ద లక్షీ ్మనర్సు, ఇరుప లక్ష ్మయ్య, వజ విమల ఐలబోయిన సుక్కమ్మ , సూరమ్మ, సారమ్మ, పాపక్క, సంధ్య, రజిత మరియు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి యూరియా వాడకండి

కొత్తగూడ ఆగస్టు 05 ప్రభాత వార్త



పంటలకు మోతాదుకు మించి యూరియా వాడవద్దని, తర్వాత పంట కాలానికి కూడా కాకుండా, ఇప్పుడు అవసరం ఉన్న మేరకు మాత్రమే యూరియా నీ కొనుగోలు చేయాలని, యూరియా బస్థాలకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా నీ వాడచ్చని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ వాట్సప్ ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని రైతు సోదరుల కావల్సిన యూరియా అందు బాటులో ఉందని, శనివారం ఉదయం కూడా 35 టన్నుల (777 బస్తాల) యూరియా పొగుళ్లపల్లి సొసైటీ కి రావడం జరిగిందన్నారు. అది అన్లోడ్ చేస్తున్నప్పుడు రైతులు లైను గా ఉండడం జరిగిందన్నారు. ఇప్పుడు ఇంకా 17.5 టన్నుల (390 బస్తాల) యూరియా సొసైటీ వద్ద అందు బాటులో ఉందన్నారు. ఇంకా మండలానికి యూరియా తెప్పించడం జరుగుతుందన్నారు. ఇప్పుడే విత్తనాలు వేసే సమయం కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు

## గుండెపోటుతో వ్యవసాయ కూలి మృతి

కొత్తగూడ ఆగస్టు05 ప్రభాతవార్త



మండలం లోని వేలిబెల్లి గ్రామంలో రూపురెడ్డి బాపురెడ్డి(56) అనే వృద్ధుడు వ్యవసాయ కూలి గుండెపోటుతో మృతి చంద్ర సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన ఒక్కరి పొలంలో నారు పంచడం కోసం కూలికి నడుచుకుంటూ వెళ్లేసరికి ఆయాసం రావడంతో వరం పక్కకు కూర్చున్నాడు గమనించిన కూలీలు ఏమైందని అడగగా కళ్ళు తిరుగుతున్నాయి ఇంటికి వెళ్ళు అని వాళ్ళు చెప్పగా వెళ్తాను తర్వాత అని చెప్పిన వెంటనే కింద కి ఒరిగి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు.

## సీసీ రోడ్లు సైడ్ డ్రైన్లు లేక ప్రజల అవస్థలు

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

*ములుగు, జూలై 5, ప్రభాతవార్త :*



ములుగు జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్లపై నడవాలంటే అడుగు తీసి అడుగు వేయడానికి బురద కారణంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని రోడ్లన్నీ బురదమయం అవుతున్నాయి. ప్రధానంగా జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు అవస్థల పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అంతర్గత రోడ్లు కొన్ని సిసి రోడ్లు అయినప్పటికీ మెజారిటీ రోడ్లు మట్టి రోడ్లుగా ఉండడం జరుగుతుంది. ఈ రోడ్లకు సీసీ రోడ్లు వేయాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. అలాగే రోడ్లకి ఇరువైపులా సైడ్ డ్రైన్లు లేకపోవడంతో మురికి కూపాలుగా మారుతున్నాయి. మురుకు నీటి ఉండి వచ్చే దుర్వాసనతో ముక్కులు పలిగిపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి గ్రామాలలోని అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా మార్చాలని డ్రైన్లు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆర్ఎం సార్...మా దసరా కానుకేది..!?

### లక్కీడ్రా విజేత ఆవేదన

*గూడూరు, జూలై 5, ప్రభాతవార్త*



ప్రయాణీకులను ఆకర్షించేందుకు లక్కీ డ్రా తాయిలం చూపించిన ఆర్టీసి అధికారులు డ్రాలో గెలిచిన విజేతలకు తాము ప్రకటించిన బహుమతులు అందజేయడంలో జాప్యం చేస్తున్న సంఘటన తెలిసింది. తాము గెలుచుకున్న ఆర్టీసి వారి కానుక ఇంకెప్పుడందుకుంటామో అని అనుకుంటూ ఏడాదిన్నర కాలంగా ఎదురు చూస్తున్న వైనం వెలుగు చూసింది. ఈ లక్కీ డ్రా విజేతల్లో గూడూరు మండలానికి చెందిన ఓ యువకుడు కూడా ఉండగా అతను కూడా ఈ కానుక కొరకు ఎదురు చూస్తున్న క్రమంలో ఈ విషయాన్ని ఆయన 'ప్రభాతవార్త' దృష్టికి తెచ్చాడు. సదరు వివరాలిలా ఉన్నాయి. ఆర్టీసి బస్సుల వైపు ప్రయాణీకులను ఆకర్షించేందుకు ఆర్టీసి వారి ఆధ్వర్యంలో 2023లో దసరా పర్వదినం సందర్భంగా ఒక ప్రయోగం చేపట్టారు. తమ బస్సుల్లో ప్రయాణించిన వారికి లక్కీ డ్రా స్కీంలో బహుమతులు అందించే ప్రక్రియ చేపట్టారు. దీనికి ప్రయాణీకులు చేయాల్సిందల్లా ఆ సంవత్సరం అక్టోబర్ 18 నుండి 30 వరకు బస్సుల్లో తాము తీసుకున్న టికెట్లపై తమ మొబైల్ ఫోన్ నంబర్లు వేసి ఆ టికెట్లను బస్టాండ్లలో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సుల్లో వేయడమే. కాగా ఆ సమయంలోనే గూడూరు నుండి నర్సంపేట వరకు ఆర్టీసి బస్సులో ప్రయాణించిన స్థానిక పెద్ద వద్దెరగూడెం యువకుడు శివరాత్రి శ్రీనివాస్ కూడా తన టికెట్‌పై తన మొబైల్ నంబర్ (9848768530) రాసి లక్కీ డ్రా బాక్సులో వేసాడు. ఆ తర్వాత 2024 జూన్ 3న అప్పటి వరంగల్ ఆర్ఎం శ్రీలత సమక్షంలో తీసిన డ్రాలో శ్రీనివాస్ కూడా తన టికెట్‌పై బహుమతి గెలుచుకున్నాడు. ఇలా పది మంది ప్రయాణీకులు బహుమతులు గెలుచుకున్నారు. డ్రాలో గెలుపొందిన ప్రతి ప్రయాణీకుడికి రూ.9900లు నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ఇంతవరకు బాగానే ఉంది. ఆ తర్వాతే అసలు తంటా వచ్చి పడింది. డ్రా తీసిన నాటి నుండి ఇప్పటి వరకు కూడా ఆర్టీసి వారు ప్రకటించిన నగదు బహుమతి తమకు అందలేదని లక్కీ డ్రా విజేతలు వాపోతున్నారు. కాగా బహుమతి కోసం ఎదురు చూస్తున్న తాను కూడా ఆర్ఎం కార్యాలయానికి ఎప్పుడు వెళ్లి అడిగినా డ్రా వివరాలను పై అధికారులకు అందజేసామని, ఏ విషయమైనా అక్కడి నుండే రావాలని చెవుతున్నారని శ్రీనివాస్ తెలిపాడు. తనతో పాటు లక్కీ డ్రా గెలుచుకున్న వారిని కూడా ఇటీవల అడిగితే వారికి కూడా గిఫ్ట్ అందలేదని చెప్పారన్నారు. లక్కీ డ్రా ద్వారా బహుమతులిస్తామని ప్రకటించి, తీరా డ్రాలో గెలిచిన తర్వాత ప్రకటించిన బహుమతులు ఇవ్వకుండా కాలయాపన చేయడం ఏమిటని శ్రీనివాస్ ప్రశ్నిస్తున్నాడు. ఆర్టీసి వారు ఇప్పటికైనా రెండేళ్ల క్రితం లక్కీ డ్రాలో విజేతలైన తమ ప్రయాణీకులకు బహుమతులు అందజేసి తమ మాట నిలబెట్టుకోవాలని పలువురు ఆర్టీసి అభిమానులు కోరుతున్నారు.

# ట్రిపుల్ఐటీకి అర్హత సాధించిన విద్యార్థులు

### - అభినందించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లా నుండి ట్రిబుల్ ఐటీ కి 49 మంది విద్యార్థులు ఎంపిక కావడం అభినందించదగిన విషయం అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ట్రిబుల్ ఐటి ఆరు సంవత్సరాల కోర్సుకు ఎంపిక కావడం జిల్లా కీర్తిని పెంచినట్లు అయ్యిందన్నారు. ఎంపికైన జాబితాలో జనగామ జిల్లాకు చెందిన 49మంది విద్యార్థులు ప్రవేశం పొందబోతున్నారని, ఇందులో కొడకండ్ల మండలం నుండి అత్యధికంగా 15మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశం పొందారన్నారు. జాఫర్‌గఢ్ మండలం నుండి పదిమంది విద్యార్థులు, ఘనపూర్ నుండి 5మంది, లింగాలఘనపూర్, చిల్పూర్, జనగాం, బచ్చన్నపేట మండలాల నుండి ముగ్గురు చొప్పున, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల నుండి ఇద్దరు చొప్పున మిగతా మండలాల నుండి ఒకరి చొప్పున ప్రవేశం పొందబోతున్నారు. తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ కొడకండ్ల నుండి అత్యధికంగా ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల కొడకండ్ల నుండి ఐదుగురు మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. ఇలా జిల్లా నుండి 49మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపికైన 49మంది విద్యార్థులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా జిల్లా నుండి ఎక్కువ మంది విద్యార్థులు సాంకేతిక విద్య పొందడానికి అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ చూపాలని, ఇందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా చదివించి పదో తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధిస్తే ట్రిబుల్ ఐటీ బాసరలో మన జిల్లా అధిక స్థానంలో సీట్లు పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులకు జిల్లా పాలనాధికారి రిజ్వాన్ భాషా షేక్ గారు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ట్రిబుల్ ఐటీలో సీట్ పొందిన ప్రతీఒక్కరినీ అభినందించారు. పొందడానికి కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

## పన్నుల సేకరణతో సమకూరుతున్న ఆదాయం

### -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూలై 5 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణములోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే నిర్వహించి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 1768 ట్రేడ్ లైసెన్స్‌లు ఉన్నాయన్నారు. వాటి డిమాండ్ రూ.28.13లక్షలు కాగా, ఉన్న ప్రతీఒక్క షాపును సర్వేచేసి, ట్రేడ్‌లైసెన్స్‌లు జారీ చేయటం జరిగిందన్నారు. అంతేకాక 2025-26 సం.లో 2125షాపుల అన్నింటికీ కొలతలు విధించి 150షాపులకు రీ మెజర్‌మెంట్స్ చేసి, ట్రేడ్ లైసెన్స్‌లు జారీ చేస్తూ కొత్తగా 357లైసెన్స్‌లు జారీ చేయడం జరిగిందని వివరించారు. జనగామ పట్టణములో మొత్తం అసెస్‌మెంట్స్ 15,574ఇందులో నివాస గృహాలు12,841ఉన్నాయని, నివాసేతర గృహాలు1088, మిక్స్‌డ్ గృహాలు 1645లకు గాను రూ.567.64లక్షల డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణములో 2730గృహాలను రీఅసెస్‌మెంట్ చేయగా, రూ.44.89లక్షల డిమాండ్ పెంచడం జరిగినదని, క్రొత్తగా అసెస్‌మెంట్స్ చేయడం జరుగుచున్నదన్నారు. పట్టణములో శిథిలావస్థలో/ కూలిపోయిన (65)గృహాలను గుర్తించి (అట్టి వాటికి రూ.28.43లక్షలు) లను ఆన్‌లైన్ నుండి తొలగించామన్నారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలను కోరారు.

# ఈనెల 8న జిల్లాకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాక

### -ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికై ఈ నెల 8న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శనివారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పోతో కలసి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8న మహబూబాబాద్ మండలం సోమ్లతండా, కేసముద్రం మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని, అతిథులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు నిర్మించాలని, సభా ప్రాంగాణంలో త్రాగునీరు సౌకర్యం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి శానిటేషన్ చేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పార్కింగ్ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత విభాగాలు జిల్లా యంత్రాంగం సమన్వయంతో కలసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, అధికారులు విద్యాసాగర్, బీమ్లానాయక్, డియంహెచ్‌వో డాక్టర్ రవిరాథోడ్, డిపిఓ హరిప్రసాద్, పవన్‌కుమార్, మదన్‌గోపాల్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఆదర్శపాఠశాల విద్యార్థిని

*బచ్చన్నపేట, జూలై 5 ప్రభాతవార్త :*



ట్రిపుల్ ఐటికి ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భారతిదేవి తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థిని బొలుగుల వైష్ణవి ట్రిపుల్ ఐటి బాసర కి ఎంపికైన శుభసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలియచేశారు,